

## మిస్ వరల్డ్ పోటీదారుల రాక సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 08, ఏప్రిల్ 2025 | 16 పేజీలు






# సమస్యల.. పరిష్కారానికి కృషి

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులను గత నెలలో ఖరారు చేసిన కాంగ్రెస్ సోమవారం ఖరారైన అభ్యర్థులతో ప్రమాణ స్వీకారం శాసనమండలిలో ఘనంగా నిర్వహించారు. అద్దంకి దయాకర్, కేతావత్ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఖరారు కాగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. కాంగ్రెస్ నుంచి దయాకర్, శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేయగా సిపిఐ నుండి నెల్లికంటి సత్యం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవంలో తెలంగాణ శాసనసభ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి, ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖమంత్రి ఎన్. ఉత్తం కుమార్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తెలంగాణ శాసనసభ సెక్రటరీ నరసింహ చార్యులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, బాలు నాయక్ , మందుల సామ్యూల్, పల్ల రాజేశ్వర్ రెడ్డి, లోక్సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రఘు నందన్ రావు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని శాసనమండలిలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి తోడ్పడతామని ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్సీలు అన్నారు.

2 లో..

**ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం**

**ప్రమాణ స్వీకారం చేయించిన శాసనమండలి చైర్మన్**

**పాల్గొన్న రాష్ట్ర మంత్రులు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం ప్రాతినిధ్యం**



2 లో..

# మింగిన నిధులను.. కక్కించేదెవరు?

**అడ్మినిస్ట్రేషన్ పేరిన రూ.లక్షలు దారి మళ్లింపులు**

**ఆడిట్ తీరుతో నిర్వీర్యమౌతున్న సహకార వ్యవస్థ**

**పప్పు దినుసుల పేరిట రూ.లక్షల గుటకాయలు స్వహా**

**ఎరువుల కొను'గోల్'మాల్**

**వార్త వరుస కథనాలతో సహకార శాఖలో ఉక్కిరి బిక్కిరి**

**భువనగిరి, ప్రభాతవార్త**

నిబంధనలను తుంగలో తొక్కుతూ అడ్డగోళుగా దిగమింగుతున్న ప్రజా ధనాన్ని కక్కించే నాధుడే కరువయ్యాడు. ఆర్థికంగా చితికిపోయిన సహకార సంఘాలకు జీవం పోయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గత 8 ఏళ్ల నుంచి ధాన్యం కొనుగోలు బాధ్యతలను సహకార సంఘాలకు అప్పగించింది. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యంను మిల్లులకు ఎగుమది చేసినందుకు గాను క్వింటాలుకు రూ.32 చొప్పున సహకార సంఘాలకు ప్రతి సీజన్‌లో రూ.లక్షలు జమ చేసింది. కేవలం సహకార సంఘాలకే సుమారుగా రూ.70 కోట్ల నిధులను కమీషన్ల రూపకంగా విడుదల చేస్తే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని కొన్ని సహకార సంఘాలు పప్పు.. బెల్లంలా నిధుల దుర్వినియోగం జరుగుతున్నా అభ్యంతరం చెప్పాల్సిన ఆడిట్ విభాగం అధికారులు అక్రమార్కులకే కొమ్ము

# మారని రైస్ మిల్లర్ల తీరు!

**మరింత తగ్గిన మద్దతు ధర**

**రూ.2వేలకే కొనుగోలు చేస్తామని మొండికేసిన మిల్లర్లు**

**మిర్యాలగూడ, ప్రభాతవార్త**

మిర్యాలగూడ రైస్ మిల్లర్ల తీరు మారడం లేదు..సీజన్ ప్రారంభంలో అన్ని రకాల వడ్లకు క్వింటాళ్లకు రూ.2400 నుండి2450లు చెల్లించడం మిల్లర్లు..వడ్ల రాక పెరగడంతో రేట్లు అమాంతం తగ్గించేశారు. క్వింటాళ్లకు రూ.200 నుండి 300 తగ్గించి కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి అన్ని రకాల వడ్లను మద్దతు ధరకే కొనుగోలుచేయాలని అధికారుల అదేశాలను మిల్లర్లు దిక్కరిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి అదే విధంగా స్థానిక రైతులు

2 లో..



# సమస్యల పరిష్కారానికి కృషి

(మొదటి పేజీ తరువాయి..)

**కేతావత్ శంకర్ నాయక్:**

కేతావత్ శంకర్ నాయక్ 15 ఏప్రిల్ 1972లో మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం కేతావత్ తండా లో జన్మించారు. తల్లిదండ్రులు హంస్లీ, వీర్య నాయక్. ఈయనది వ్యవసాయ కుటుంబం. 1998 నుండి 2001 వరకు దామరచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పనిచేశాడు. దిలావర్పూర్ గ్రామ సర్పంచ్ గా కూడా పని చేశారు. 2001లో జనరల్ స్థానం నుంచి జెడ్పిటిసి గా ఎన్నికై 2006 వరకు పనిచేశారు. 2006 నుంచి 2011 వరకు జనరల్ స్థానాల్లో ఎంపీపీగా ఎన్నికై పని చేశారు. 2011 నుంచి 2014 వరకు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా పని చేశారు. 2014 నుంచి 2019 వరకు తిరిగి జడ్పిటిసిగా పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశారు. 2019 నుంచి నేటి వరకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. అదేవిధంగా 2014 నుంచి 2019 వరకు జిల్లా ప్లానింగ్ కమిటీ సభ్యుడుగా పని చేశారు. ఎమ్మెల్సీగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

**అద్దంకి దయాకర్**

అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సినీ నటుడు. 1971 ఏప్రిల్ 4న ఎన్నికల్లో గ్రామం ఆత్మకూరు ఎస్ మండలం సూర్యాపేట జిల్లా లో జన్మించారు. తల్లిదండ్రులు రామ లచ్చు, జానకమ్మ. భార్య పేరు నాగమణి. ఈయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎం కామ్, ఎంసీఏ, పీహెచ్డీ పూర్తి చేశారు. 2014, 2018 సంవత్సరంలో రెండు సార్లు తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గంలో నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత పిసిసి ప్రధాన కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా నియమితుడయ్యారు. 2023 ఎన్నికల్లో దయాకర్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వలేదు. మార్చి 13న దయాకర్ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. పార్టీ అధిష్టానం తనపై ఎంతో నమ్మకంతో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందున కృతజ్ఞతలు తెలిపారు. శాసనమండలిలో తన వాయిస్ వినిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**నెల్లికంటి సత్యం**

నెల్లికంటి సత్యానికి సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. 1969 సంవత్సరం జూన్ ఆరవ తేదీన నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ఎల్లలగూడెంలో ఆయన జన్మించారు. తల్లిదండ్రులు పార్వతమ్మ, భార్య పేరు అన్నపూర్ణ. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పొలిటికల్ సైన్స్ పూర్తి చేశారు. చిన్ననాటి నుండే వామపక్ష భావజాలానికి ఆకర్షితుడై విద్యార్థి దశ నుండి పోరాటాలకు రూపుదిద్దిన నేత సత్యం. ఆనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా పెత్తందారి విధానము నశించాలని కోరిన వ్యక్తి. 1983 లో ధర్మం బిక్షం పోటీ చేయగా ఎన్నికల్లో పాల్గొని సిపిఐ బలోపేతం కోసం కృషి చేశారు. నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేశారు. 1985 నుండి 2000 వరకు ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా , జిల్లా కార్యదర్శిగా పని చేశారు. 2010 నుంచి 2016 వరకు సిపిఐ మునుగోడు మండల కార్యదర్శిగా పనిచేశారు. 2016 నుండి సిపిఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శిగా 2020 నుండి సిపిఐ జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడిగా పనిచేస్తున్నారు. ధర్మ బిక్షం వారసత్వం సురవరం స్వార్తి పల్లా పట్టుదల కూనంనేని మార్గదర్శకంలో ముందుకు సాగుతున్న నెల్లికంటి సత్యాన్ని ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి వరించింది. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పొత్తులలో భాగంగా కాంగ్రెస్ నాయకత్వం సిపిఐ కి ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీ ఇచ్చి మాట నిలుపుకుంది. కుదిరిన ఒప్పందం ప్రకారం మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు సిపిఐ నాయకులు తో పాటు ఢిల్లీ కంటి సత్యం కూడా తనవంతు కృషి చేశారు.

ఈ నేపథ్యంలోనే ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానంలో అవకాశం కల్పిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ అధిష్టానము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుపుకున్నారు. బీసీ నేతగా పేరు ఉన్న సత్యం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలిలో తన వాణి ని వినిపిస్తానని ఏ సమస్య ఉన్న సభ దృష్టికి తీసుకెళ్తానని తనపై ఎంతో విశ్వాసంతో నమ్మకంతో పదవిని ఇచ్చినందున వారి నమ్మకాలను వమ్ము చేయకుండా తన వంతు పాత్ర నిర్వర్తిస్తానని సత్యం తెలిపారు. ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అభ్యర్థులకు ఆయా పార్టీల నేతలు అభినందనలు తెలిపారు. పలువురు నాయకులు సన్మానించారు. రాజకీయంగా మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్సీ కోట ఎన్నికల్లో సత్యమును మార్చి 9న సిపిఐ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు.

# మింగిన నిధులను కక్కించేది ఎవ్వరో..!?

(మొదటి పేజీ తరువాయి..)

కాస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. జిల్లాలో పెట్రోల్ బంకుల ఏర్పాటు వివరాలను తమ వద్ద ఎటువంటి లేవని చెప్పిన అధికారులే దొడ్డి దారిన జారీ చేసిన ప్రొసీడింగ్స్ కు కొమ్ము కాస్తూ సహకార శాఖలోని కొంత మంది అధికారులు పిఎసిఎస్ల నిర్వాహణ బాధ్యులకు కొమ్ము కాస్తూ నిధుల దారి మళ్లింపులకు తోడ్పాడుతున్నారని ఏకంగా ఆ శాఖ ఉన్నతాధికారులకే ఫిర్యాదులు వెళ్లిన సంఘటనలు లేకపోలేదు. ప్రతి సీజన్లో అందుబాటులో ఎరువులను సరఫరా చేయాలని రూ.లక్షలు వెచ్చించి సహకార సంఘంలో దిగుమతి చేసుకుని రైతులకు విక్రయించే ఎరువుల క్రయ విక్రయాల్లో వచ్చిన డబ్బులను సేవింగ్ ఖాతాల్లో జమ చేయకుండా రూ.లక్షలను దుర్వినియోగం చేశారని, జిల్లా పరిధిలోని ఒక సహకార సంఘంలో ఆడిట్ అధికారులు గుర్తించినా సదరు అధికారిపై చర్యలు తీసుకోకుండా బేర సారాలు కొనసాగించారన్న ఆరోపణలు లేకపోలేదు. ఒకవైపు ధాన్యం కొనుగోళు కేంద్రాల నిర్వాహణ పేరిట, మరోవైపు పెట్రోల్ బంకుల పేరిట, గోదాములు, సహకార సంఘాల భవనాల నిర్మాణాల పేరిట కొన్ని సహకార సంఘాల నిర్వాహకులు జరిగిన పనికి రెట్టింపులో రికార్డులు సృష్టించి రూ.లక్షల ప్రజా ధనాన్ని స్వహా చేస్తున్నారన్న ఆరోపణలు చేస్తూ కొంత మంది పాలకవర్గ సభ్యులు సాక్షాత్తు రాష్ట్ర స్థాయిలోని సహకార శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటనలు ఉన్నాయి. కాగా గత మూడు రోజులుగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని సహకార సంఘాల్లో చోటు చేసుకుంటున్న నిధుల గోల్మాల్ వ్యవహారాలపై వార్త వరుస కథనాలతో అనేక అక్రమాలను, అవకతవకలను వెలుగులోకి తెస్తుండటంతో సహకార శాఖలో అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న బాధ్యులు ఉక్కిరి బిక్కిరికి గురౌతున్నారు. సహకార సంఘాల్లో చోటు చేసుకుంటున్న నిధుల దుర్వినియోగంపై అభ్యంతరం చెప్పి అక్రమార్పులపై కొరడా ఝులిపించేలా నివేధికలు తయారు చేయాల్సిన ఆడిట్ ఆదికారుల్లోని కొంత మంది అధికారులు అంతా సవ్యంగా ఉందంటూ తప్పుడు నివేధికలు గత కొంత కాలంగా తయారు చేస్తున్నారు. జిల్లా పరిధిలోని ఒక సొసైటీలో గత రెండేళ్ల క్రితం పప్పు దినుసులను వినియోగదారులకు సరఫరా చేస్తామని సుమారుగా రూ.10 లక్షల నిధులు నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేశారని, అడ్డంగా ఆడిట్లో దొరికిపోయినా నేటికీ సదరు నిధుల వ్యవహారం కొలిక్కి రాకపోవడంతో జిల్లాలో చర్చనీయాశంగా మారింది. ఇదే సొసైటీలో సుమారుగా రూ.5 విలువచేసే ఎరువుల గోల్మాల్ జరిగినట్లు ఇదే ఆడిట్ అధికారులు గుర్తించినా నిధులు రాబట్టడంలో సంబంధిత అధికారులు ఘోర వైఫల్యం చెందారన్న ఆరోపణలు లేకపోలేదు. ధాన్యం కొనుగోళ్ల పేరిట వచ్చే కమీషన్ డబ్బుల్లో జిల్లా స్థాయిలోనే అడ్మినిస్ట్రేషన్ చార్జీల పేరిట 2.5 శాతం నిధులను గత 8 ఏళ్ల నుంచి జిల్లా స్థాయిలోనే దారి మళ్లింపులు జరుపుతున్నారు. ఏటా జిల్లా స్థాయి అధికారుల నుంచి అనుమతులు తీసుకోకుండానే దర్జాగా దారి మళ్లిస్తున్న నిధులను ఏ అవసరాలకు వినియోగిస్తున్నారో జిల్లా కలెక్టర్కు, అదనపు సంయుక్త కలెక్టర్కు తెలియకుండా గోప్యంగా వ్యవహారిస్తున్న తీరు పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నాయి.



## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే దృష్టితో ప్రతీ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయంలో స్పందించాలని సూచించారు. ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అని పేర్కొంటూ, ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగ జీవితానికి ఆశీర్వాదం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా జీవించడం మానవుని హక్కు

**-ప్రపంచ ఆరోగ్య దినోత్సవ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి..**

**-సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఆరోగ్యంగా జీవించడం మానవుని హక్కు అని, ప్రపంచ ఆరోగ్య దినోత్సవ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి తెలిపారు. ఆర్థికంగా వెనకబడిన ప్రజలు ఆరోగ్య సంరక్షణ ఎలాగో తెలియని నిస్సహాయ స్థితిలో ఉంటారని అలాంటి వారికి కనిపించే ఆశజ్యోతులే ఆశ వర్కర్లు అని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ కౌన్సిల్ హాలులో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ..న్యూట్రిషన్ ఆహారం తీసుకుంటూ, వ్యాయామం, యోగ లాంటి అలవాట్లను కలిగి ఉంటే రోగాలు దరికిచేరవన్నారు. వేసవిలో పనిచేసే ఉపాధి హామీ పని కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు విరివిగా అందించాలని జడ్జి సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మారని రైస్ మిల్లర్ల తీరు..!

(మొదటి పేజీ తరువాయి..)

వడ్ల లోడుతో వెనక్కువెళ్లలేని నిస్సహాయతను అదునుగా చూసుకొని..మిల్లర్లు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. ప్రతి కొనుగోలు సీజన్లో సిండికేట్గా మారుతున్న రైస్ మిల్లర్లు తమ దోపిడి ఈ పర్యాయం కూడా కొనసాగిస్తున్నప్పటికీ అడ్డుకునే అధికారులు కరువయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే అత్యధిక రైస్ మిల్లులు కలిగిన మిర్యాలగూడ ప్రాంతానికి సన్నధాన్యం భారీగా వస్తోంది. పచ్చగింజ, తేమ శాతం సాకుతో..ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం చేస్తూ తాము చెప్పిన ధరకు కొనుగోలు చేస్తేనే వడ్లను దిగుమతి చేసుకుంటామని రైస్ మిల్లర్లు మొండికేస్తున్నారు.దీంతో దిక్కుతోచని రైతులు తక్కువ ధరకే నాణ్యమైన



ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లా కలెక్టర్ నుండి ఉన్నతస్థాయిఅధికారులు ధాన్యం కొనుగోళ్లపై ఫోకస్ చేసి రైతులకు కనీసం మద్దతు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. లారీల్లోవచ్చే ధాన్యం దిగుమతి స్థానిక రైతులు సాగు చేసిన సన్న దాన్యం కొనుగోలుకు కొర్రీలు పెడుతున్న రైస్ మిల్లర్లు..ఏపి సహా ప్రాంతాల్లోదళారుల ద్వారా లారీల్లో పెద్ద మొత్తంలో వచ్చే ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకుంటున్నారు. లోకల్గా రైస్ మిల్లులు ఏర్పాటు చేసి సరైననిబంధన పాటించకుండా కాలుష్యాన్ని స్థానిక ప్రజలపై మోపుతున్న రైస్ మిల్లర్లు ఈ ప్రాంత రైతులకు మొండి చెయ్యి చూపి..ఇక్కడ రైతులకు మాత్రం తక్కువ ధర చెల్లిస్తుండడం గమనార్హం..

**తూనికల కొలతల శాఖల తనిఖీలు ఎక్కడ..?**

**వేబ్రిడ్జిల నిర్వహణపై అనుమానం వ్యక్తం చేస్తున్న రైతులు**

ధాన్యం కొనుగోలు సీజన్ ప్రారంభంలోనే క్షేత్రస్థాయిలో పర్యటన చేసి వేబ్రిడ్జిలపై వేస్తున్న కాంటాలు సరైన తూకం చూపుతున్నాయా లేక రైతులుతెచ్చిన ధాన్యాన్ని తక్కువ కాంటా వేసి దోపిడి చేస్తుండ్రా అనే విషయమై తూనికల కొలతలశాఖ అధికారులు తనిఖీల జాడ కనిపిస్తలేదు.ప్రస్తుతం రైస్ మిల్లులకు ధాన్యం భారీగా వస్తున్న నేపథ్యంలో తూనికల కొలతలశాఖ అధికారులు తనిఖీలు చేపట్టి సరైన తూకం అనే విషయమై రైతులకు క్లారిటి ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

## ఇద్దరు పేకాటరాయుళ్ల అరెస్ట్

*.కోదాడ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*

మున్సిపల్ పరిధిలోని శ్రీరంగాపురంలో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను సిసిఎస్ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది పట్టణ సీఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీరంగాపురం లోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న విశ్వస నీయ సమాచారం మేరకు సిసిఎస్ పోలీసులతోపాటు పట్టణ పోలీసులు దాడులు చేసి గోపయ్య, గోపి అనే ఇద్దరినీ అదుపులోకి తీసుకుని వారి నుండి 6 వేల 900 రూపాయల నగదు, 3 సెల్ ఫోన్స్, ఒక బైక్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.పేకాట అడడం, నిర్వహించడం చట్టపరమైన నేరమని, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు శాఖ గట్టి నిఘా ఉంచినదనీ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు సంభందించిన సమాచారాని డయల్ 100, స్థానిక పోలీసులకు ఇవ్వాలన్నారు.

## అనారోగ్య సమస్యతో యువతి ఆత్మహత్య

*చౌటుప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని రాంనగర్‌కు చెందిన గుండ్ల మౌనిక(25) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని మృతి చెందింది. మృతురాలి తండ్రి గుండ్ల రామచంద్రయ్య పోలీసులకు చేసిన ఫిర్యాదులో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తన కుమార్తె అయిన మౌనిక గతంలో నేత్రాలయంలో ఉద్యోగం చేసేదని, గత ఏడాది నుంచి ఎర్ర రక్త కణాలు తగ్గుతూ పెరుగుతూ ఉండటంతో నీరసంగా ఉంటుందన్నారు. ఇంటి వద్ద ఉంటూ ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమౌతుందన్నారు. సోమవారం ఉదయం పండ్లు విక్రయించుకునేందుకు తాను షాపుకు వెళ్లామని, తన కుమారుడు, కోడలు సైతం వారి పనులపై వెళ్లారన్నారు. తన భార్య మధ్యాహ్నా భోజనం కోసం తన వద్దకు వచ్చిందన్నారు. తిరిగి ఇంటికి వెళ్లి ఇంట్లో ఉన్న కుమార్తెను ఎంత పిలిచినా తలుపులు తెరువకపోవడంతో తలుపులు పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి చూసే సరికి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఎందన్నారు. వెంటనే చుట్టుపక్కల వారి సహాయంతో తన కుమార్తెను అంబులెన్స్ సహాయంతో చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు. ఆస్పత్రిలో పరీక్షించిన వైద్యులు అప్పటికూ మృతి చెందినట్లు ధృవీకరించి తెలిపినట్లు తెలిపారు. గత ఏడాది నుంచి తన కుమార్తె ఆరోగ్యం నిలకడగా లేదని, తీవ్ర మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

–మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య



**మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ మల్లికంటి లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అద్దంకి– నార్కట్‌పల్లి రహదారిపై మిర్యాలగూడ మండలం క్రిష్టాపురం వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా లారీ ఇసుక లోడ్‌తో అతివేగంగా వెళ్తుండడంతో అడ్డగించి నట్లు పేర్కొన్నారు. లారీ డ్రైవర్ బత్తుల రాజును ప్రశ్నించగా నల్లగొండకు చెందిన రాచకొండ నగేష్‌గౌడ్‌కు చెందిందని తెలిపారన్నారు. బాపట్ల జిల్లా చిన్నగంజం గ్రామం నుండి హైద్రాబాద్ కు తరలిస్తున్నారని అయన పేర్కొన్నారు. ఇసుకకు సంబంధించి ఎలాంటి అనుమతుల పత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచాలి

*పెద్దవూర ఏప్రిల్ 7 ప్రభాతవార్త*



వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఎంఈఓ తరి రాము అన్నారు. సోమవారం పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించారు.ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థుల ప్రగతి పాఠశాల గ్రేడింగ్ వచ్చే విద్యా సంవత్సరం బడిబాటలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు ఈ విద్యా సంవత్సరంలో పరీక్షల విభాగంలో నిర్వహించిన మార్కులు గ్రేడింగ్ సకాలంలో కంప్లీట్ చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులను కోరారు. ఈ విద్యా సంవత్సరం మంచిగా పని చేసిన ప్రధానోపాధ్యాయులందరిని అభినందించినది వచ్చే విద్యా సంవత్సరం కూడా విద్యార్థుల సంఖ్యను పెంచి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది. ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 7*



ఈరోజు నందికొం మున్సిపాలిటీలో ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి నందికొండ మున్సిపాలిటీ ఐదవ వార్డు శివ్వ సుగుణమ్మ కు 42 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు సుమారు రెండు సంవత్సరాల క్రితం మోకాలి శస్త్ర చికిత్స చేయించుకున్న సుగుణమ్మకు ఈరోజు ఎమ్మెల్సీ చేతుల మీదుగా చెక్కును అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని అన్నారు పేదవారికి ఈ చెక్కు చేదోడువాదోడుగా పని చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి ఎక్కలూరిశ్రీనివాస్ రెడ్డి బుర్ర వెంకటరెడ్డి బుర్ర వెంకట్ రెడ్డి అంజద్ ఖాన్ రాధికా బాయి తదితరులు పాల్గొన్నారు

## నెలలు గడుస్తున్న కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు పడిగాపులు

క్రింది స్థాయి అధికారుల ఇష్టారాజ్యం,
పట్టించుకోని ఉన్నత స్థాయి అధికారులు
గుర్రంపోడు తాసిల్దార్ అధికారుల నిరక్ష్య్లం
ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజానీకం

**పెద్ద ఆడిశర్లపల్లి, 07 ఏప్రిల్ (గురంపోడు)ప్రభాతవార్త:** నెలలు గడుస్తున్నా కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, ప్రజలు తాసిల్దార్ కార్యాలయంలో పడిగాపులు కాస్తున్న కింది స్థాయి అధికారులు నిరక్ష ్య్లంగా ఇష్ట రాజ్యాంగం ఎవ్వరిస్తున్నారని ప్రజలు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, కళ్యాణ లక్షి ్మ కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నప్పటికీ వాటికి సంబంధించిన సర్టిఫికెట్లను తీసుకోవడం కోసం ప్రజలు గుర్రంపోడు తాసిల్దారు కార్యాలయంలోని అధికారులు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు, గుర్రంపోడు మండలంలోని కళ్యాణ లక్షి ్మ కోసం పేదింటి ఆడపడుచు కుల ఆదాయ సర్టిఫికెట్ల కోసం రెండు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్న నేటి వరకు కూడా ధ్రువీకరణ పత్రాలను ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు తెలిపారు, జిల్లాస్థాయి ఉన్నతాధికారులు కార్యాలయాన్ని సందర్శించి సామాన్య ప్రజానీకం పై నిరక్ష ్య్లంగా ఉన్న అధికారులపై విచారణ చేసి సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రజలు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు,

## పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి




**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 7:** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. సోమవారం అనుమల మండలం నాయుడుపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా నిరుపేద ఇంట్లో సన్న బియ్యం సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెల్ల కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ప్రతి పేదవాడు ప్రభుత్వం అందించే ఫలాలను అందిపుచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. అనంతరం అంగన్ వాడి నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా చింతగూడెం గ్రామంలో కూరాకుల పార్వతమ్మ కృష్ణయ్య ఏర్పాటు చేసిన సన్న బియ్యం సహపంక్తి భోజనంలో పాల్గొని గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరు నారాయణ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, చింతల చంద్ర రెడ్డి బైరెడ్డి కోటిరెడ్డి, గౌని రాజ రమేష్ యాదవ్, నకిరేకంటి సైదులు మాదిగ, నిమ్మల లక్ష్మారెడ్డి, మందడి సుధాకర్ రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, కూరాకుల రామయ్య, మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, ఆవుల యాదయ్య, సోమరాజు కూరాకుల సైదులు, కందుల మదన్, రావుల శ్రీనివాస్, రామారావు, సర్దార్ నాయక్, మాజీ సర్పంచ్లు కిరణ్, కుంటి గొర్ల శ్రీనివాస్, వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోసంగి వెంకటేశ్వర్లు, చిరంజీవి, రాంబాబు, దుండిగల నరసింహ, మోతి పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

*కట్టంగూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మానసిక దివ్యాంగుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని ఈదులూరు గ్రామంలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి కట్టంగూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పరడ గ్రామానికి చెందిన కాసర్ల శ్రీనివాస్ రెడ్డి (47) పుట్టుకతో మానసిక దివ్యాంగుడు. 25 సంవత్సరాల క్రితం పెండ్లి అయింది. పెళ్ళైన 3 సంవత్సరాలకే భార్య విడాకులు తీసుకుని వెళ్లిపోయింది. కాగా ఈ నెల 2వ తేదీ సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన శ్రీనివాస్‌రెడ్డి రాత్రి వరకు తిరిగి రాలేదు. దాంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. సోమవారం ఈదులూరు గ్రామ శివారులో మారబోయిన కళమ్మ వ్యవసాయ బావిలో ఓ వ్యక్తి శవాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని బయటికి తీయగా శ్రీనివాసరెడ్డిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మృతుడి తల్లి యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మునుగోటి రవీందర్ తెలిపారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

*నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్7*



నిడమనూరు మండలం గుంటుపల్లి సమీపంలో సోమవారం బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎర్రబెల్లి గ్రామం చెందిన ఉప్పునూతల నరసింహ 41 వ్యక్తి తన గ్రామం నుండి బైక్ పై మిర్యాల గూడకు బయలుదేరాడు. మార్గ ఎధ్యలోనే గుంటుపల్లి గ్రామ శివారులోకి రాగానే బైకు అదుపుతప్పి రోడ్డు పక్కన కిందపడ్డాడు. దీంతో తీవ్రంగా గాయపడినరసింహను స్థానికులు 108 లో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు తరలించగా అక్కడే మృతి చెందాడు. కాగా నరసింహ ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి కోటిరెడ్డి వ్యక్తిగత డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. మృతుడి భార్య మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉప్పు సురేష్ తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 7*

నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ఆర్థిక సమస్యలతో మనస్థాపాని గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది సాగర్ ఎస్సై సంపత్ తెలిపిన వివరాల ప్రకారం హిల్ కాలని చెందిన నెల్లం శ్రీనివాసరావు నీటిపారుదల శాఖ విభాగంలో డిండిలో పనిచేస్తున్నారు ఆయనకు కొంతకాలంగా అనారోగ్యం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడటంతో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య విజయ శ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు జరుగుతున్నట్లు తెలిపారు. వీరికి ఇద్దరు పిల్లలు ఒక ఆడ ఒక మగ సంతానం కలరు.

## తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల ఆందోళన.

**ఏప్రిల్ 7 ప్రభాతవార్త తిప్పర్తి** తిప్పర్తి వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ నిర్వహించిన దాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఆందోళ వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ తో.. కొనుగోలు చేసిన ధాన్యానికి.. కోతలు పెడుతున్న మిల్లర్లు.క్వింటా ధాన్యానికి రెండు కేజీల తరుగు తీయడంపై రైతుల ఆగ్రహం.పరిశీలనకు వచ్చిన.. నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డిని నిలదీసిన రైతులు...రైతులను తరుగు పేరుతో దోపిడీ చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్. చేస్తున్నారు

# రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్...**

*కోదాడ ఏప్రియల్ 7, ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలు గాలికి వదిలేసి, మంత్రులు గాలి మోటార్లలో తిరుగుతూ, ముఖ్యమంత్రి కొట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తూ కాలయాపన చేస్తున్నారని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 25 ఏళ్ల గులాబీ జెండా తన లక్ష్యాన్ని సాధించి తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన పార్టీ అని కొనియాడారు.



హైడ్రా పేరుతో పేద ప్రజల జీవితాలను నాశనం చేస్తూ భూముల అమ్మకాలు జరుపుతున్నారని, మూగజీవాలు గోస పడుతున్నాయని ఆరోపించారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో నీటిపారుదల శాఖ మంత్రి గాలి మోటార్లలో తిరుగుతున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి తెలంగాణ అభివృద్ధి కోసం ప్రజా సమస్యలపై పోరుబాట పట్టిందని, ఈనెల 27 న జరిగే ఆవిర్భావ రజితోత్సవ వేడుకలతో కాంగ్రెస్ పతనం మొదలవుతుందని అన్నారు. వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, నూకల యుగంధర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎస్.కె నయీమ్, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, పల్లా నర్సి రెడ్డి, శీలం సైదులు, జానకి రామాచారి, మాజీ జడ్పీటీసీలు బట్టు శివాజీ, కోల ఉపేందర్, మార్తా ఉపేందర్, మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఆల్వాల అపర్ణ వెంకటేశ్వర్లు, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, సతీష్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్



*అనంతగిరి ఏప్రిల్ 07 ప్రభాత వార్త:*

పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని దేగ బాబు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ కంపెనీలో భాగంగా మండలానికి చెందిన 62 మంది లబ్ధిదారులకు 62 లక్షల 7 వేల 192 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలన్నారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ,తహశీల్దార్ హిమబిందు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూస్క్ శ్రీనివాసరెడ్డి,పార్టీ నాయకులు గుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, బాబు నాయక్, హనుమంతుల వెంకటయ్య, నాగిరెడ్డి,గుర్రం వెంకట్ రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు బిల్లు ను ఉపసంహరించుకోవాలి



*కోదాడ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వక్ఫ్ బోర్డ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లును ఉపసంహరించుకోవాలని కోదాడ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని దుర్గాపురం క్రాస్ రోడ్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లౌకికవాద వ్యతిరేక చర్యలు అన్నింటిని లౌకిక వాదులు ఖండించాలన్నారు. ప్రభుత్వం బిల్లు ను ఉపసంహరించుకోకపోతే యావత్ భారతదేశం ముస్లిం సోదరులు అన్ని ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ సాబ్, మోలానా,షాబుద్దీన్ మదర్, బాజాన్, ఖలీద్, రషీద్, శమీ, ఇమ్రాన్,బషీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు కన్వీనర్ గా అంజనేయులు

*నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*



మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ గా నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన గుజ్జా అంజనేయులను ఎన్నిక చేసినట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో మాల మహానాడు మండల కార్యాలయం ప్రారంభించిన అనంతరం మాల మహానాడు మండల అధ్యక్షుడు కొమ్ము రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సన్నాక సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నియోజవర్గ కన్వీనర్ గా నాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మాల మహానాడు సంఘాన్ని బలోపేతం చేస్తూ మాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని తెలిపారు. సమావేశంలో మాల మహానాడు జాతీయ మహిళ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, మాల మహానాడు నియోజకవర్గ నాయకులు చెవుల నాగేశ్వరరావు, పప్పుల వీరబాబు, పిడతల వెంకటేశ్వర్లు,మాల మానాడు మండల మహిళా అధ్యక్షురాలు నోసిన లావణ్య, నాయకులు, పాల్గొన్నారు.

## దళారుల మాయమాటలకు మోసపోవద్దు



*అనంతగిరి ఏప్రిల్ 07 ప్రభాత వార్త:*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ హిమబిందు అన్నారు.సోమవారం మండలంలోని గోండ్రియాల,ఖానపురం గ్రామాల్లోని సొసైటీలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సంబంధించిన చివరి గింజ వరకు మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఏ ఒక్కరు కూడా దళారులకు నమ్మి మోసపోవద్దని సూచించారు.ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2,320 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2300 చొప్పున చెల్లించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా సన్న రకం ధాన్యానికి బోనస్ కూడా రూ.500 చొప్పున చెల్లించడం జరుగుతుందని వివరించారు.మిగతా సెంటర్లను కూడా వరుస క్రమంలో ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో గోండ్రియాల సొసైటీ చైర్మన్ నెలకూర్తి ఉషారాణి,ఖానపురం మాజీ ఎంపీటీసీ గింజుపల్లి రమేష్,ఖానపురం సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు,గోండ్రియాల గ్రామ శాఖ కాంగ్రెస్ బాబురావు, దేవాదాయ చైర్మన్ రమేష్, మాగి యాకోబు,వెంకన్న, సీఈవోలు రమేష్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ కి వాటర్ ప్యూరిఫైయిర్ బహుకరణ

*మునగాల ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు గ్రామానికి చెందిన డాక్టర్ కేతిరెడ్డి .వెంకటేశ్వర రెడ్డి గ్రామీణ ఉద్యోగుల సమఖ్య సహకారంతో రూ .15000 విలువగల వాటర్ ప్యూరిఫైడ్ బహుకరించారు. రానున్న రోజులలో పాఠశాల అభివృద్ధికి గ్రామీణ ఉద్యోగుల సమఖ్య సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందా. శ్రీనివాస రావు, వీరభద్రం, జోగయ్య, నాగేశ్వరరావు, పెద్ద హుస్సేన్, లింగరాజు, నర్సి రెడ్డి, మహ్మద్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులుతదితరులుపాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు

*నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రభాత వార్త:*

యాసంగి ధాన్యం చేతికి రావడంతో మండలంలో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నారు. మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు మధ్య దళారీలను ఆశ్రయిస్తున్నారు. దీంతో మద్దతు ధర లభించక నష్టపోతున్నారు. ఇప్పటికే ఈ యాసంగిలో వరి పైర్లు తెగుళ్ల బారిన పడి పంట దిగుబడి తగ్గింది. రైతులకు పెట్టుబడి కూడా పెరిగింది. అయినప్పటికీ తెగుళ్ల నివారణ విషయంలో ఎంతో జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రస్తుతము సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు మధ్య దళారీల చేతుల్లో నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆందోళనలు కూడా చేపట్టారు. స్పందించిన అధికారులు కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నారు.

## కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులు

*నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*

మండలంలోని కాగిత రామచంద్రపురం నుండి బరకత్ గూడెం వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. గత నెల రోజులుగా పనులు వేగవంతం చేశారు. సింగిల్ రహదారితో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి రహదారి విస్తరణకు నిధులు మంజూరు చేయించి ఫిబ్రవరి మాసంలో శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో విస్తరణ పనులు వేగవంతం చేశారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుంది. నడిగూడెం రామచంద్రాపురం మీదుగా ఖమ్మం, కూసుమంచి, పాలేరు తదితర గ్రామాలకు వాహనాలు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటాయి. సింగిల్ రహదారి కావడంతో ట్రాఫిక్ సమస్య కారణంగా ఇబ్బంది జరుగుతుంది. దీంతో రహదారి విస్తరిస్తున్నారు. బరకత్ గూడెం నుండి పెద్ద సంఖ్యలో వాహనాలు నిత్యం వెళ్లి వస్తుంటాయి. రహదారికి ఇరువైపులా గుబురుగా కంప చెట్లు ఉండటం పక్కనే పొలాలు ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది తప్పడం లేదు. రహదారి విస్తరణతో ప్రజలకు సౌకర్యం కలుగుతుంది. సాధ్యమైనంత తొందరలో విస్తరణ పనులు పూర్తిచేసే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు

## హక్కుల సాధనకు ఉద్యమించాలి



*నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*

మాల మహానాడు నాయకులంతా ఐక్యతగా ఉండి హక్కులకై ఉద్యమించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి కోరారు. సోమవారం మండల కేంద్రంలో మాల మహానాడు కార్యాలయమును మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మతో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాల మహానాడు మండల నూతన కమిటీకి ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షులుగా కొమ్ము రమేష్, ఉపాధ్యక్షులుగా కామల్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా బూరుగడ్డ థామస్, కోశాధికారిగా కొమ్ము కిరణ్, సహాయ కార్యదర్శిగా కాలతిరిపి గురుస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దాసరి నరేష్, గౌరవ సలహాదారులుగా పసుపులేటి మల్లికార్జున్, మండల మహిళా అధ్యక్షురాలుగా నోసిన లావణ్య, కార్యవర్గ సభ్యులుగా దారా జేసుబాబు,నోసిన కోటయ్య, పప్పుల విజయ్, చింతమల్ల సైదులు, పప్పుల నర్సయ్య, రెడ్డిమళ్ల రాంబాబు, వాసా సందీప్,వినోద్, వీరబాబు తదితరులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ గా ఎన్నికైన గుజ్జ ఆంజనేయులు, నూతన అధ్యక్షుడు కొమ్ము రమేష్ లను గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గ్రామంలో ప్రధాన రహదారిపై మాల మహానాడు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జిల్లా, మండల, గ్రామాల మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# దళారులను అమ్మి మోసపోవద్దు

### పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ఎమ్మెల్యే సామేలు

*అడ్డగూడూరు, ఏప్రిల్ 07 ప్రభాతవార్త:*

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండలంలోని జానకీపురం, చిర్రగూడూరు గ్రామాల్లో పీఏసీఎస్‌లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు. అనంతరం జానకీపురంలో అంబటి రామచంద్ర ప్రమీల దంపతుల ఇంట్లో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో చేసిన వంటలను వారితో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఎక్కడ రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం అందించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్



కొప్పుల నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు ఇటికాల చిరంజీవి, పాశం సత్యనారాయణ, బాలెంల సైదులు, కోట విద్యాసాగర్, నన్నుబోతు సమ్మయ్య, చిత్తలూరి అశోక్, మందుల సోమయ్యా, బోనాల రమేష్, కొమ్మిడి ఉపేందర్, కుటికంటి రమేష్, అంబటి సమ్మయ్య, తహశీల్దారు శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఏవో పాండురంగాచారి, ఏఈఓ అక్షర, సీఈఓ వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులకు సంచులు పంపిణీ

*: ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే సంతలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో నిత్యవసర సరుకులు తీసుకపోవుటకు వాడుకునే సంచులను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, ఆత్మకూరు బీఆరెస్వి పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్, కదిరె నవీన్, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, పంజాల రాజు, కట్టెకోల నర్సింహ, బండ కృష్ణ యాదవ్, కూరెళ్ళ వినయ్, మాద మచ్చగిరి గౌడ్, మాద నరేష్ గౌడ్, మహ్మద్ యూనుస్, ఎలిమినేటి మచ్చగిరి, కొమరాజుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### కలెక్టరేట్ ముందు ధర్నా, ప్రజావాణిలో వినతి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త*



:అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. అనంతరం ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగాసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 8 లో మూడు ఎకరాలు ఖాళీగా ఉన్నందున అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో రెండు మాసాల నుండి పేదల పక్షాన పోరాటాలు కొనసాగిస్తున్నామని ఇప్పటికే ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఐలయ్యకి, ఆలేరు ఎమ్మార్వోకి దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలలు, ఇందిరమ్మ ఇన్డ్లు కట్టివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, సిపిఐ నాయకులు పోతు ప్రవీణ్, యాట ఉపేందర్, భూ పోరాట కమిటీ సభ్యులు మోతే భవాని, సంపత్, పార్వతి, సంధ్య, సరిత, యాదమ్మ, శ్యామల, ఎల్లమ్మ, క్రాంతి కుమార్, లక్షి ్మ నరసమ్మ, ఉపేంద్ర తదితరులు

# ఈనెల 13న జరిగే భారీ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి

*బీబీనగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*



నిరుద్యోగ యువత కోసం ఈనెల 13వ తేదీ ఆదివారం మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ స్కూల్ సమీపంలో గల ఖాళీ స్థలంలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు, జాబ్ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం గోడపత్రికలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబటి తరుణ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం తన ఆధ్వర్యంలో 50 పైగా కంపెనీలతో, 5000 కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు స్పాట్ ఆఫర్ లెటర్ లను అదే రోజు అందజేయనున్నట్లు తెలిపారు. ఐటీ ఐటిఈఎస్, కోర్ రంగాలు, ఫార్మా, బ్యాంకింగ్ ఆస్పి టాలిటీ, నర్సింగ్, రిటైల్, ఎఫ్ఎంసీజి, మేనేజ్మెంట్ నైపుణ్యంతో కూడిన, నైపుణ్యం లేని ఉద్యోగాలు ఈ జాబ్ మేళాలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్ కుమార్, దేవరుప్పల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి కడెం పాండు, మాజీ వార్డు సభ్యులు బరిగాల రవి, ఎస్టీ మోర్చా నాయకులు విజయ్, శ్రీను, వెంకట్, మండల నాయకులు నర్సింహ్మా, గణేష్, నరేష్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

# సిఎస్ఆర్ నిధులు జమ చేయని పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

*బీబీనగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఎమ్మెస్ఎన్ పరిశ్రమ యాజ మాన్యం అభివృద్ధి నిధులను జమ చేయడం లేదని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్ ఆరోపిస్తూ సోమవారం పంచాయతీ కార్య దర్శికి ఆర్టిఐ చట్టం కింద వివరాలను ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెస్ఎన్ పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రోగాలు గ్రామస్తులకు లాభాలు కంపెనీ యాజమాన్యానికి అన్నట్లుగా ఉన్నదని అన్నారు. గ్రామపంచాయతీకి రావలసిన నిధులను జమ చేయడం లేదని ఆరోపించారు. కంపెనీ కాలుష్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చెంగల వెంకట కిషన్ రావు, పంజాల ఈశ్వర్ గౌడ్, ఎండి కుతుబుద్దీన్, ముతోజు అశోక్ చారి, మర్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# భీమ లింగం వద్ద గుర్రపు డెక్క అకు తొలగింపు

*వలిగొండ ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*



హైదరాబాద్ తో పాటు శివారు ప్రాంతాల్లో నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షానికి మండలలోని సంగం మూసి ఉధృతంగా ప్రవహించడంతో మూసీలో కొలువై ఉన్న భీమ లింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారినీ గుర్రపు డెక్కా ఆకు కప్పేయడంతో భక్తులకు ఇబ్బందిగా మారింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త సురకంటీ మరళీదర్ రెడ్డి తన స్వంత నిధులతో జేసిబిల సాయంతో గుర్రపు డెక్క ఆకును తొలగించారు. ఈ కార్యక్రమం లో జక్కల వెంకటేష్, పడమటి వెంకటరెడ్డి , గర్దాసు మధు, మేకల మల్లేష్, ఉదయ్, శశికుమార్, భాస్కర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 7 ప్రభాసవార్త:*



ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిలుపు మేరకు మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా సమాఖ్య సభ్యులకు ఆరోగ్య సూత్రాల పై అవగాహణ కల్పించారు. అనంతరం మహిళలకు స్వీట్లు, మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటారన్నారు. ప్రపంచంలోని ప్రజలందరి ఆరోగ్య స్థాయిని పెంచడం, వ్యాధులను నివారించడం, ఆరోగ్య, విద్యను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అనేక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తుందన్నారు. మండల సమాఖ్య ఏపియం కొడవర్తి పక్కీరయ్య, నల్ల చంద్ర స్వామి, యాస మానస, కోరే పావని, మోలుగురి శిరీష, మహేశ్వరీ, మంజుల, పి. శ్యామల, యం డీ సోని, టి. రోజా, కే. సంతోష, యం సోని, పి. పారిజాత, డి. లక్షీ ్మ, వెంకటమ్మ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*

మండలంలోని సిద్దాపురం గ్రామానికి చెందిన రేపాక మనోహర్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని సరస్వతి విద్యాలయం (తెలుగు మీడియం) 201314 బ్యాచ్ కు చెందిన స్నేహితులు మనోహర్ కుటుంబానికి అండగా నిలిచి రూ.13,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. తోటి స్నేహితులు మనోహర్ కు మనోధైర్యం చెబుతూ పిల్లలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల ప్రసాద్, తొండల అనిల్ కుమార్, గడ్డం సతీష్, భోనగిరి సతీష్, ఎలిమినేటి మచ్చగిరి, లోడి వినోద్ పాల్గొన్నారు.



## గ్యాస్ రసీదు అడిగి తీసుకోండి

...మాచన రఘునందన్




**చింతపల్లి,7ఏప్రిల్,ప్రభాతవార్త:** వంటగ్యాస్‌కు రసీదు అడిగి తీసుకోవాలని, తద్వారా రసీదులో ఉన్న నిర్ణీత మొత్తాన్ని చెల్లించాలని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం ఆయన మాల్‌లో గ్యాస్ సిలిండర్‌లు సరఫరా చేస్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ కొందరు వినియోగదారులు తమ చరవాణి నుంచి గ్యాస్ రీఫిల్ బుక్‌చేసే సౌకర్యం ఉన్నప్పటికీ డెలివరీ బాయ్‌లకు ఎంత అడిగితే అంత చెల్లించడం అలవాటు అయ్యారన్నారు.మిస్డ్‌కాల్,వాట్సప్ నంబర్లకు ఫోన్ చేసి కూడా గ్యాస్ రీఫిల్ బుక్ చేసుకునే సౌలభ్యం ఉందని ఆయన వెల్లడించారు.కాగా వినియోగదారులు మాత్రం అవన్నీ వదిలిపెట్టి గ్యాస్‌డెలివరీబాయ్‌లను ప్రాధేయపడటంవల్ల అక్రమాలు జరగడానికి ఆస్కారం ఉందని,రఘునందన్ అభిప్రాయపడ్డారు.గ్యాస్ ఏజెన్సీలు సైతం సిలిండర్‌లను సకాలంలో సరఫరా చేస్తే ఫిర్యాదులకు అవకాశం ఉండదని రఘునందన్ స్పష్టం చేశారు.

## నూతన శాసన మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన

..ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి,7ఏప్రిల్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు విజయశాంతిల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ,టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్,ఎంపి రఘువీర్‌రెడ్డిలతో కలిసి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన శాసనమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజాసేవ ,సంక్షేమం కోసం కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.శాసన మండలిలో వారి అనుభవం,నాయకత్వం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే బాలునాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఉత్తమ్ కుమార్‌రెడ్డి,డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్,ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి,తెలంగాణ లెజిస్లేచర్ సెక్రటరీ డా.నరసింహచార్యులు,ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్,మాజీ మంత్రి జానారెడ్డి,ఎమ్మెల్యేలు బి.లక్ష్మారెడ్డి,మందుల శ్యామ్యూల్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపిలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, రఘునందన్‌రావు, పలువురు ప్రజా ప్రతినిధులు,రాజకీయ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.ర

## జిల్లా స్థాయి టోర్నమెంట్

డిండి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద తండ గ్రామపంచాయతీ చెరుకుపల్లి స్టేజి వద్ద బంజారా భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న క్రికెట్ ప్రారంభమవుతుందని ప్రథమ బహుమతి 50116 తో పాటు షీల్డ్ ద్వితీయ బహుమతి 30116 షీల్డ్ తృతీయ బహుమతి 15116 షీల్డ్ ఉంటుందని మ్యాచ్ టెన్నిస్ బాల్ తో నిర్వహిస్తారని ఎవరికిట్టు వాళ్ళే తెచ్చుకోవాలని ఒక టీంలో ఆడిన వారు మరొక టీంలో ఆడకూడదని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మేన్ ఆఫ్ ది సిరీస్ ఉంటుందని ఎంట్రీ ఫీజు 1000 చెల్లించి పేర్లు నమోదు చేయించుకోవాలని మరిన్ని వివరాలకు 9951627937, 8309110881 సంప్రదించాలని తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

మునుగోడు,7ఏప్రిల్,ప్రభాతవార్త:



మండలంలోని చీకటిమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో గుర్రం జలంధర్ తండ్రి గుర్రం అంజయ్య అనారోగ్యంతో సోమ వారం మరణించారు.విషయం తెలిసిన బిఆర్ఎస్ మండల నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజయ్య పార్ధీవదేహాంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారగోని అంజయ్యయ,మేకల శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిళ్ల నగేష్,పగిళ్ల శ్రీను,పగిళ్ల శేఖర్,పగిళ్ల శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## జిపి కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

...నాంపల్లి చంద్రమౌళి




**నాంపల్లి,7ఏప్రిల్,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రజానాట్య మండలి అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాంపల్లి ఎంపిడివో ఆఫీస్‌ముందు కార్మికులు ధర్నా నిర్వహించి ఎంపిడివోకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ జిపి కార్మికులకు వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని,మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ,వారి న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారుర.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పల్లెటి హరికృష్ణ,నాగిళ్ల ఎల్లయ్య,ఉపాధ్యక్షులు అబ్బనబోయిన వెంకటయ్య,సహాయ కార్యదర్శి గణేష్,మరియమ్మ,అరుణ,ఉషయ్య,లక్ష్మయ్య,సభ్యులు అబ్బురలీ,జువికిలాల్, బాల్కోటి అంజయ్య, సాయిలు, సైదమ్మ, సులోచన, రమ్మ, చంద్రయ్య, సాయమ్మ,రాములు,రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటు అభినందనీయం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల్లో స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయంమైన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలో పరడ గ్రామానికి చెందిన



యంఎస్ఆర్ గార్డెన్స్ వ్యవస్థాపకులు మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన యంఎస్ఆర్ స్విమ్మింగ్ పూల్ ను ఎమ్మెల్యే వీరేశం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను శ్రీనివాస్ యాదవ్ లను అభినందించారు. ఈకార్యక్రమం లో మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పుట్టా నరసింహారెడ్డి, గుండు పరమేష్ గౌడ్, బండారి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది యాదగిరి, మిట్టపల్లి శివ, బెజవాడ సైదులు, ముత్యాల లింగయ్య, గట్టిగొర్ల సత్తయ్య, అయితగోని నర్సింహ, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, ముక్కాముల శేఖర్, మర్రి రాజరత్నం, సోమగాని రామకృష్ణ గౌడ్, గోషిక అంజన్ కుమార్, బుచ్చాల వెంకన్న గౌడ్, బొడ్డుపల్లి సైదులు, ఐతగోని సైదులు గౌడ్, మద్దెల గణేష్, పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

...నాంపల్లి శంకర్

...ఈ నెల 19న నిరవధిక సమ్మె



**చండూరు,7ఏప్రిల్,ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించా తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి నాంపల్లి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ నెల 19న నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యాదగిరికి సమ్మె నోటీస్ అందజేశారు.కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని,జివో నెంబర్ 51ని సవరించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు,ప్రమోషన్లు కల్పించాలని కోరారు. అదేవిదంగా ఎక్స్‌గ్రేషియాతోపాటు,మరణించిన కార్మికుని దహన సంస్కా రాలకు రూ.20వేలు ఇవ్వాలని,గుర్తింపుకార్డు,తదితర సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిఎడల నిరవదిక సమ్మెలోకి వెళతామాని అన్నారు.ఈ కార్యక్రమంలో భిక్షమయ్య, మల్లయ్య, సైదులు, నగేష్ రాములు,భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదు

...ఎస్ఐ వెంకన్నగౌడ్



**చండూరు,7ఏప్రిల్,ప్రభాతవార్త:** చండూరు మండల పరిధిలో పోలీసుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సోమవారం 11 నెంబర్ ప్లేట్ లేని వాహనాలతోపాటు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించే ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకన్నగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వాహనదారులకు సూచించారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## డిగ్రీ కళాశాల ప్రాక్టికల్స్ పరీక్షలు బహిష్కరణ

**హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 7:** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా జరగాల్సిన గ్రూప్‌బి ప్రాక్టికల్స్ పరీక్షలు బహిష్కరణ చేయనున్నామని హాలియా సృజన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జూలకంటి అప్పారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ పిలుపుమేరకు సోమవారం నుండి డిగ్రీ సెకండ్, థర్డ్, ఫోర్త్ సెమి ప్రాక్టికల్స్ జరగవలసి ఉన్నందున కళాశాలకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ మరియు విద్యార్థుల స్కాలర్షిప్ గత మూడు సంవత్సరాలుగా రాని యెడల యాజమాన్యాలు మరియు విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాం. యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి వడ్డీలు కట్ట లేని పరిస్థితిలో ఉన్నందున , ప్రాక్టికల్స్ బహిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. ఈనెల 11 నుండి జరగాల్సిన తీరి పరీక్షలు కూడా బహిష్కరిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజుల రియంబర్స్మెంట్ విద్యార్థులు స్కాలర్షిప్ ఇవ్వాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

## ఉగాది పురస్కారం అందుకున్న గుండ్రాంపల్లి వాసి సదానందం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :*

విశ్వావసు నామ సంవత్సర ఉగాది 2025ను పురస్కరించుకుని సాహిత్య రంగంలో విశిష్ట కృషి చేస్తున్న వారికి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విపంచి ఫౌండేషన్ వారు ప్రతి ఏటా అందించే ఉగాది పురస్కారం 2023కు గానూ చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన రచయిత అంతటి సదానందం గౌడ్ ను ఎంపిక చేసింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో సదానందం కవి, విమర్శకులు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డా. ఏనుగు నరసింహా రెడ్డి, భాషా సంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, తెలంగాణ సాహిత్య అకాడమీ నామోజు బాలాచారి, సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ చేతుల మీదుగా పురస్కార పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహు



కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సదానందం మాట్లాడుతూ.. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి సత్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ వికాస సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నక్కెర్తి శ్రీనివాసా చారి, విపంచి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు అందోజు నాగభూషణము, డా.వలుపదాసు ఆనంద్, కామన్ డయాస్ హైదరాబాద్ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి కనకాచారి, సామాజిక కార్యకర్త, న్యాయవాది మోతుకూరి శ్రీనివాస్, జ్యోతిష పరిశోధకులు కూరేళ్ల నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య. శిబిరం నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆఫ్ నవ్య

*కిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 7*



సోమవారం నకిరేకల్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వయోవృద్ధులకు అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ నవ్య సంయుక్తంగా ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా స్థానిక న్యాయమూర్తి మంజుల సూర్యావర్ సీనియర్ జడ్జి హాజరై శిబిరాన్ని ప్రారంభించి అనంతరం వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. ఈ వైద్య శిబిరంలో 16 మంది వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఒగోడు వైద్యశాల డాక్టర్లు వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ అధ్యక్షులు లయన్ బి ప్రకాశరావు, కార్యదర్శి లయన్ ఎన్ సూర్యచంద్రావు, కోశాధికారి లయన్ శివకోటి ఆంజనేయులు, లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ నవ్య అధ్యక్షులు లయన్ ఎన్ రమాదేవి, కార్యదర్శి ఎం జె ఎఫ్ లయన్ డి పద్మజ, కోశాధికారి లయన్ రఘునమ్మ, ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం అధ్యక్షులు పి ఎం జె ఎఫ్ లయన్ ఎన్ రామ్మోహన్రావు, కార్యదర్శి లయన్ ఎల్లపరెడ్డి యాదగిరిరెడ్డి కోశాధికారి ఎం జె ఎఫ్ లయన్ కందాల నారాయణరెడ్డి, ట్రస్ట్ సభ్యులు ఎం. జె. ఎఫ్. సూర్య కుమార్ ,వరకాంత నారాయణరెడ్డి రావిరాల అశోక్, ఆర్ సి గుడి పూరి వెంకటేశ్వరరావు, జెడ్ సి దేవి రెడ్డి రవీందర్ రెడ్డి, కందాల పాపిరెడ్డి, తక్కలపల్లి ప్రభాకర్ రావు, బిచినేపల్లి మునీందర్ రావు హాజరైనారు.

## బాధిత కుటుంబానికి ఆర్ధిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ సోమవారం ఆగ్రామంలోని కృష్ణయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి న్నివాళి అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ అధ్యక్షుడు టేకుల అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు జనగాం సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు అంతటి రాజు, కాటం సత్తయ్య, సీనియర్ నాయకులు గోలి శంకరయ్య, రూపని ఎల్లయ్య, ముదుపు



యాదిరెడ్డి, దొండ యాదయ్య, వట్టిపల్లి మల్లేష్, దేశబోయిన మల్లేష్ యాదవ్, మంకాల లింగస్వామి, నోముల రాము, అంశల శ్రవణ్ కుమార్, దేవిరెడ్డి లింగారెడ్డి, కూరాకుల సురేష్, గోలి మహేష్, చిరగోని శ్రీశైలం, చెరుకు శ్రీకాంత్, గోలి సురేష్, వడ్డేపల్లి శివప్రసాద్, వెన్నపూసల శ్రీశైలం, గుర్రం అంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అరూరి శివకుమార్, బైకాని స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 7:*

సీఎం సహాయ నిధి ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలోని అనన్య వెంచర్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల చెందిన 35 మందికి 9,20,500 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్న పేద మధ్యతరగతి వర్గాల ప్రజలు అప్పుల పాలు కావద్దని గత బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి పథకాన్ని చేపట్టినట్టు చెప్పారు. ఈ యొక్క సీఎం సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు సుమతి పురుషోత్తం, అల్లి పెద్దిరాజు యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ మాజీ బి.ఆర్.పార్టీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రమేష్ జి, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోరపల్లి వెంకటేశ్వర్లు, తిరుమలగిరి సాగర్ మండల మాజీ మండల అధ్యక్షుడు బీవీ రమణ రాజు, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం, అంజాద్ ఖాన్, హజారిగూడెం ఉపసర్పంచ్ జలీల్, టిఆర్ఎస్ పార్టీ 10వ వార్డు ఇంచార్జ్ బందిలి పెద్దసైదులు, తాజా మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ చాపల సైదులు, మూడోవార్డ్ ఇంచార్జ రావులపాటి ఎల్లయ్య, సికే యూత్ అధ్యక్షులు బండిరమేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మద్ది మడుగు మార్క్, కొట్టాల శీను, షేక్ జానీ, మక్బుల్, బెజవాడ కృష్ణ, నిడమనూరు పిఎసీయస్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్, చేగొండి కృష్ణ, గుంటక మధుసూదన్ రెడ్డి, షేక్ కరీం, ధన్ పాల్ రెడ్డి, మండలి శ్రీనివాస్ యాదవ్, పొదిల మల్లయ్య యాదవ్, బెజవాడ కృష్ణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






## శంకరయ్య మృతదేహానికి ఘన నివాళి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పంచాయతీలో వాటర్ మెన్ గా పనిచేస్తున్న మెరుగుమళ్ళ శంకరయ్య సోమవారం గుండెపోటుతో మృతి చెందగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల పరిషత్ అధికారి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి తాటికొండ లిం స్వామి ఆగ్రామంలోని శంకరయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈసంద ర్భంగా నగేష్ మాట్లాడుతూ రోజు మాదిరిగానే విధులు నిర్వహిస్తున్న శంకరయ్య సోమవారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందడం బాధాకరమని, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధించారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సీఐటీయూ నాయకులు మంకాల బాలమ్మ, లింగయ్య, యాదయ్య,గణేష్, మల్లమ్మ, సత్తెమ్మ, ప్రేమలత, వసంత, లలిత, శంకరయ్య,రేణుక, రాములు, జోగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వల్లాల ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ట భారత్ వేడుకలు

*శాలిగౌరారం .ప్రభాతవార్త. ఏప్రిల్ 7*




శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో ఈరోజు ఏక్ భారత్ శ్రేష్ట భారత్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకల్లో విద్యార్థులు హరియాణ రాష్ట్ర సంప్రదాయ దుస్తుల్లో ఆ రాష్ట్ర సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంప్రదాయ దుస్తులతో అందరినీ అలరించారువిద్యార్థులు వివిధ వేషధారణలో అందరిని ఆకట్టుకున్నాయి"ఏక్ భారత్ శ్రేష్ట భారత్" అనే నినాదం ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టారు ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం:దేశంలోని అన్ని ప్రాంతాల మధ్య ఐక్యత, సమగ్రతను పెంపొందించడం,దేశంలోని వివిధ సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలను ప్రోత్సహించడం, దేశంలోని యువతకు దేశభక్తి, పరోపకార భావాలను పెంపొంచడం మరియు వివిధ సంస్కృతుల మధ్య సామరస్యాన్ని పెంపొందించడం.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మరియు ఉపాధ్యాయులు సంధ్యారాణి, చిత్తలూరి సత్యనారాయణ, సంపత్ కుమార్, దామెర్ల కృష్ణయ్య, కుక్కడపు శ్రీనివాసు, శ్రీరాములు, సృజన, సంగీత, అనురాధ, శ్వేత, మల్లేష్,రాధ, జేబున్నీస,సహన, యూనుస్, రవి, వేణు, సరస్వతి, సువర్ణ, పావని, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# మిస్ వరల్డ్ పోటీదారుల రాక సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 7** బుద్ధపూర్ణిమ సందర్భంగా మే 12న నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుధవనాన్ని సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీదారుల రాక సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిస్ వరల్డ్ పోటీ దారుల రాక ఏర్పాట్ల విషయమై సోమవారం సాయంత్రం ఆమె తన ఛాంబర్ లో పర్యాటక ,రెవెన్యూ, పోలీస్, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసియా దేశాలకు చెందిన 30 మంది ప్రపంచ సుందరి పోటీదారులు బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధ వనానికి రానున్నారని, ఇందులో భాగంగా ఆరోజు సాయంత్రం 4:30 నుండి 7:30 వరకు విజయ విహార్, బుద్ధ వనంలలో వారు గడిపే అవకాశం ఉందని తెలిపారు . ముందుగా వీరు హైదరాబాద్ నుండి వచ్చే దారిలో చింతపల్లి వద్ద కాసేపు విశ్రాంతి తీసుకుని బుద్ధవనానికి బయలుదేరుతారని, అనంతరం బుద్ధ వనంలో జాతక వనం పరిశీలిస్తారని, అనంతరం బుద్ధుని ధ్యాన మందిరంలో ధ్యానంలో పాల్గొంటారని, అందువల్ల వారికి ఎలాంటి లోటు పాట్లు కలగకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం తీసుకోవాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ అధికారులకు అలాగే బందోబస్తుపై పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. పాసులు ఉన్న వారిని తప్ప ఇతరులు ఎవరిని బుద్ధ వనంలోకి అనుమతించకూడదని చెప్పారు. విజయ్ విహార్ లో వారు విశ్రాంతి తీసుకునేందుకు రూములు సిద్ధం చేయాలని, ఒకవేళ నాగార్జునసాగర్ డ్యామును చూసేందుకు వచ్చినట్లయితే అక్కడ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది



తాగునీరు, దారి పొడవున పారిశుధ్యం నిర్వహించాలన్నారు. ప్రపంచ సుందరి పోటీలో పాల్గొనేవారు తిరిగే అన్ని ప్రదేశాలను ముందే తిరిగి పరిశీలించాలని, సిసిటీవీలు ఏర్పాటు చేయాలని, మెడికల్ టీం ,ఫైర్ టీములు ఏర్పాటు చేయాలని,ఆహారం ,తాగునీరుతో పాటు, అన్ని విషయాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఒక్కో ప్రదేశం వద్ద ఒక సీఐ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించాలని పోలీసు అధికారులతో కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె పునరుద్ఘాటించారు. మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, బుద్ధవనం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ సూధన్ రెడ్డి, మిర్యాల గూడ డిఎస్పి రాజశేఖర్, మిర్యాలగూడ మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారుల తోపాటు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి, ఫారెస్ట్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 7** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు .తాగునీటికి ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఆర్డబ్ల్యూఎస్,మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించా లన్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్య క్రమానికి ఇదివరకే నిర్దేశించినట్లుగా సంబంధిత అధికారులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. దేవరకొండ డివిజన్లో పౌష్టికాహార ప్రాముఖ్యత పై మరోసారి సదస్సు నిర్వహించడం జరుగుతుందని, స్థానిక శాసన సభ్యులను ఇందులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈనెల 8 నుండి 10 రోజులపాటు పోషణ పక్వాడా కార్య క్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమంలో భాగంగానే మహిళలు, గర్భిణీలు,పిల్లలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహార ఆరో జాగ్రత్తలపై గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు తెలియజేసే విధంగా మరోసారి అవగాహన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అంత కాక టీఎస్ ఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను ఆమోదించారు. అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఇంచార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# కలెక్టరేట్ .ముందు .హమాలీలు ధర్నా

జిల్లా. కలెక్టర్ కు. మే మో రాండం .అందజేసిపి. ఆర్ .పి .ఎస్ .రాష్ట్ర అధ్యక్షులు .నూనె వెంకటస్వామి

**నల్గొండ ప్రభాతవార్త ఏప్రిల్ 7** ఐకెపి . పి ఎ .సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రెండున్నర సంవత్సరాల క్రితం పెంచిన 45 రూపాయల హమాలి చార్జిని పెరుగుతున్న ధరల ప్రకారం 55 రూపాయలకు పెంచాలని పిఎసిఎస్ ఐకెపి సిబ్బంది స్థానిక హమాలీలను నిరుత్సాహపరిచి . బీహార్ హమాలీలను తీసుకువచ్చి వారికి ఆహారం నివాసం పేరిట సగం వేతనాన్ని వారే దోపిడీ చేస్తూ. ఇష్ట రాజ్యాన్ని కొనసాగిస్తున్నారని దీనిపైన సమగ్ర విచారణ జరిపి స్థానిక హమాలీలను ప్రోత్సహించే వైపున ప్రభుత్వం యొక్క కృషి సాగాలని. ప్రజా పోరాట సమితి( పి ఆర్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు . టీ . ఎస్ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు జరిగిన హమాలీల ధర్నాలు మాట్లాడారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ కు మెమోరాండం అందజేశారుఈ కార్యక్రమంలో హమాలీ జిల్లా నాయకులు ఉయ్యాల లింగస్వామి గౌడ్. మోటే కృష్ణయ్య కురుమ. దేశపాక సైదులు. బొబ్బలి మల్లేష్ యాదవ్. రాపోలు రంగయ్య. మై ల. పిచ్చయ్య. మామిడి చంద్రయ్య. అద్దంకి రామస్వామి తదితరులు పాల్గొన్నారు



# ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి

రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

గిట్టుబాటు ధర బోనస్ పొందాలి

దళారులకు అమ్మి రైతులు నష్టపోవద్దు

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 06:** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసన సభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.సోమవారం రంగుండ్ల, మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథిగా వచ్చి ప్రారంభించారు.ఆయన మాట్లా డుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి , గిట్టుబాటు ధరను, అదేవిధంగా బోనస్ పొందాలని, దళారులకు అమ్మి నష్ట పోవద్దని సూచించారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ ఏపీఎం నర్సింహ, దేవస్థాన కమిటీ చైర్మన్ నాగిరెడ్డి, పెద్దిరెడ్డి, చింతల చంద్రారెడ్డి, జటావత్ లాలు నాయక్, నాయక్ పాండు నాయక్ , సరిరామ్ నాయక్ , బద్దల వెంకన్న యాదవ్ ,నాగేంద్ల కృష్ణారెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.






# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ . డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి



**ఏప్రిల్ 7 ప్రభాతవార్త తిప్పర్తి** ధాన్యం కొనుగోలు కేంద్రాలను పంట పండించిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి . తాహ సిల్దార్ పరశురాములు. ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి లుఅన్నారు . తిప్పర్తి మండలంలోని అంతయ్య గూడెంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం గిట్టుబాటు ధరతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు రైతులు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు రైతులు ధాన్యం మధ్య దళారులకు అమ్మవద్దని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని అన్నారు మండలంలోని మామిడాల .ఎర్రగడ్డ గూడం . పజ్జూర్. తానదారుపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏపీఎం శ్రీదేవి సంఘ బంధం మండల అధ్యక్షురాలు ఎల్లంల సునీత రమేష్ రెడ్డిలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాదూరి శ్రీనివాస్ రెడ్డి . ఎల్లంల సతీష్ రెడ్డి. బొల్లెద్దు అంబేద్కర్. గూడూరు వెంకటరెడ్డి. వెంకట్ రెడ్డి .ఖలీల్. కిన్నెర అంజయ్య. దాసరి వెంకన్న ఐకెపి నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు

# రైతులు ప్రభుత్వ మద్దతు ధరను పొందాలి

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**కట్టంగూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** రైతులు పండించిన ధాన్యాన్ని కొను గోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం కట్టంగూర్ మండలవ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు తన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డీఆర్డీఏ పీడీ శేఖర్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమళ్ల జ్ఞానప్రకాశ్ రావు, వ్యవసాయ శాఖ అధికారి గిరిప్రసాద్, పీఏసీఎస్ సీఈఓ బండ మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ లు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పుట్టా నరసింహారెడ్డి, గుండు వరమేష్ గౌడ్, బండారి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, ఏపీఎం కస్తూరాజు సైదులు, ఏపీఓ కడియం రామ్మోహన్, కారింగుల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది యాదగిరి, మిట్టపల్లి శివ, బెజవాడ సైదులు, అయితగోని నారాయణ, బూరుగు శ్రీను, దార భిక్షం, ముత్యాల లింగయ్య, గట్టి గొర్ల సత్తయ్య, అయితగోని నర్సింహ, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, ముక్కాముల శేఖర్, చింత వెంకట్ నర్సు, పిన్నపురెడ్డి మధురెడ్డి, మర్రి రాజరత్నం, సోమగాని రామకృష్ణ గౌడ్, గోషిక అంజన్ కుమార్, బుచ్చాల వెంకన్న గౌడ్, బొడ్డుపల్లి సైదులు, మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఐతగోని సైదులు గౌడ్, మద్దెల గణేష్, పాల్గొన్నారు.

# నత్త నడకన నేరేడుచర్లదూపాడు రహదారి నిర్మాణ పనులు

**గుంతల మయమైన నేరేడుచర్ల దుపాడు రహదారి**
**నిధులు మంజూరైన నిర్మాణంలో జాప్యం కల్వర్టులు నిర్మించారు రహదారి పనులు నిలిపివేశారు**

నేరేడుచర్ల ఏప్రిల్ 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల దూపాడు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ నత్తనడకన నిర్మాణ పనులు జరుగుతుండడంతో ప్రజలు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, ఈ రహదారి మొత్తం అడుగడుగున గుంతల మయం కావడంతో డబల్ రోడ్డు నిర్మాణానికి 13 కిలోమీటర్లకు 16 కోట్ల రూపాయలు మంజూరు కాగా త్వరితగతిన రహదారి నిర్మాణం పూర్తయి తమ ఇక్కట్లు తొలగిపోతాయని భావించిన ప్రజలకు గుత్తేదారు ఈ రహదారిలో ఉన్న కల్వర్టను మాత్రం నిర్మించి నెలల తరబడి రహదారి పనులను చేపటకపోవడంతో మేడారం, లాల్ లక్షీ ్మపురం, వైకుంఠాపురం, జానల్ దిన్న తదితర గ్రామాల ప్రజలు ప్రతినిత్యం మండల కేంద్రమైన నేరడుచర్లకు ఇతర దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో అస్తవ్యస్తంగా ఉన్న రహదారి గుండా ప్రయాణించలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, అంతేకాకుండా ప్రస్తుతం జరుగుతున్న వరి కోతల ధాన్యం విక్రయించడానికి ట్రాక్టర్ల పై తరలించడానికి సతమతమవుతున్నామని రైతులు వాపోతున్నారు, అడుగడుగునా రహదారి మొత్తం గుంతల మాయం కావడం నేరేడుచర్ల, పెన్ పహాడ్ మండలాలకు అనుసంధానమైన ఈ రహదారిపై ప్రయాణించలేకపోతున్నామని ద్విచక్ర వాహన చోదకులు భారీ వాహన చోదకులు తెలిపారు, ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని త్వరితగ దిన రహదారి నిర్మాణం పూర్తి చేసి ప్రయాణికుల ప్రజల ఇక్కట్లు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు

# ప్రజలందరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలి

మునగాల ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ప్రపంచఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం నాగమణి మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్యనంద్ధ తల్లి, బిడ్డలఆరోగ్యం తీసుకోవాల్సిన రక్షణచర్యల గురించి ప్రచారకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్యం వ్యక్తులకే కాక మొత్తం సమాజ శ్రేయస్సుకు ఆధారమని, ఆరోగ్యకరమైన తల్లి ఆరోగ్యకరమైన తరానికి జన్మనిస్తుందనిఅన్నారు. ప్రజలు తమజీవన శైలిలో ఆహారపు మార్పులను చేసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని సంపాదించుకొని సంతోషంగా జీవించవచ్చుఅన్నారు. వేసవికాలంలో ఎక్కువ వాటర్ తీసుకోవాలని ఎండలకు ఎక్కువ దూప్రయాణాలు చేయకుండా నాకుజాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఏఎన్ఎం మొగిలిచర్ల నాగమణి, ఏఎన్ఎం మెడసిన మెట్ల. నర్సమ్మ, అంగన్వాడీ టీచర్ ముదిగొండ లలిత, ఆశావర్కర్ మరియమ్మ, మధ్యాహ్నభోజన నిర్వాహకురాలు కుంభజడ నాగమ్మ, స్వేరో మునగాల మండల అధ్యక్షులు గద్దల మోహన్ కుమార్, మునగలేటి మహేందర్, మునగలేటి విగ్నేష్, మైసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## ఎంపిడివో కార్యాలయం ముందు జిపి కార్మికుల ధర్నా

మర్రిగూడ,7ఏప్రిల్,ప్రభాతవార్త:

మర్రిగూడ మండల ఎంపిడివో కార్యాలయం ముందు తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపిడివో కార్యాలయం ముందు ధర్నా చేసి, ఎంపిడివో జిసి మున్నయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, జివో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ప్రతి కార్మికునికి పోస్టల్ ఇన్సూరెన్స్ గ్రామపంచాయతీనుండి రూ. 10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కార్మికులు గత 6 నెలలుగా వేతనాలు లేక అర్థాకలితో అలమటిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి వేతనాలు చెల్లించాలని, అదేవిధంగా కార్మికుల వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సల్ఫోజు రామలింగాచారి, సిఐటియు తెలంగాణ గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు ఊరిపక్క



లింగయ్య, మైలారం నరసింహ, జిల్లా అమృత, పెరుమాండ్ల మంజుల కటికల భారతమ్మ, గిరి అలివేలు, పోతరాజు కృష్ణయ్య, ఒంపు ముత్తమ్మ, ఎడ్ల రమణమ్మ, గ్యార దుర్గమ్మ, శరసాల లక్ష్మయ్యయ, చిరసాల రామచంద్రం, మైలారం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

## నూనె వెంకటేశ్వర్లు

చింతపల్లి,7ఏప్రిల్,ప్రభాతవార్త:




భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 7వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం చింతపల్లి మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం ఎండి జావిద్ అధ్యక్షతన నిర్వహించారు జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులకుసంక్షేమ చట్టంతీసుకురావాలని సుదీర్ఘ పోరాటాలు నిర్వహించి ఏఐటియుసి కార్మికు లకు లేబర్ కార్డులకోసం మీసేవ చుట్టూ తిరిగి తంబు పడక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే తంబు రద్దుచేసి పాత పద్ధతిని కొనసాగించాలని, కార్మికులపట్ల ప్రభుత్వం సవతితల్లి ప్రేమను చూపుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు బోకస్ కార్డులను ఎత్తివేయాలని నిజమైన కార్మికులను గుర్తించి కార్డులను మంజూరు చేయాలని సహజ మరణానికి 3లక్షల వరకు పెంచాలని, ప్రమాదబీమా రూ. 10లక్షలు, డెలివరీకి రూ. 50వేలు పెంచాలని కోరారు. ఈ నెల 12వ తారీఖున ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 7వ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో ప్రవీణ్, కోటేష్, పరమేష్, సుభాష్, శేఖర్, జంగయ్య, వెంకటయ్య, హరికృష్ణ, లింగమయ్య, యాదగిరి, వెంకటయ్య, నరసింహ, పర్వతాలు, శ్రీను, పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రభాత వార్త:

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మందికి సోమవారము కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి కళ్యాణ లక్షి ్మ చెక్కులను పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వము కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బడ్జెట్ను కేటాయించి అర్హులందరికీ అందజేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డి, గుండు శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.



# త్రిపురలో కల్యాణ మహోత్సవములు

మేళ్లచెరువు ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మేళ్లచెరువు మండలం ప్రియానగర్ కాలనీకి చెందిన సీనియర్ వేద పండితులు జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, గంగాధరశర్మ చేతుల మీదుగా త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తలలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమాలు జరిపించే అవకాశం లభించింది. సీతారాముల కల్యాణ మహోత్సవాలను మేళ్లచెరువు మండలం రా మాపురం ప్రియానగర్ శ్రీరామాలయం విశ్రాంత ప్రదాన అర్చకులు, వేద పండితులు జోష్యుల రామచంద్రమూర్తి, శ్రీగంగాధరశర్మ పర్యవేక్షణలో జరిగాయి. శ్రీరామచంద్రమూర్తి, శ్రీఆంజనేయశాస్త్రి, శ్రీగంగాధరశర్మలను ముఖ్యమంత్రి సన్మానించారు. ఈ కార్య క్రమాల్లో త్రిపుర రాష్ట్ర ముఖ్యమంత్రి మాణిక్‌సాహ, త్రిపుర తెలుగు సంఘం ప్రెసిడెంట్ శ్రీపెన ్మత్స సూర్యనారాయణరాజు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తెలంగాణ రా ష్ట్ర వేద పండితులచే త్రిపుర రాష్ట్రంలో సీతారాముల కల్యాణ మహోత్సవములు జరిపించే అవకాశం రావడం చాలా అదృష ్టంగా, గొప ్పగా భావిస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర వేద పండితులు, బ్రాహ్మణ సంఘం, అర్చక సంఘం పెద్దలు హర్షం వ్యక్తం చేసి శ్రీరామచం ద్రమూర్తిని అభినందించారు.



# ఎమ్మెల్సీ సత్యంను కలిసిన మర్రిగూడ సిపిఐ నాయకులు

మర్రిగూడ,7ఏప్రిల్,ప్రభాతవార్త:

ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్సీ సత్యంను మర్రిగూడ సిపిఐ నాయకులు సోమవారం పుష్పగుచ్ఛంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబాటులో ఉన్న మునుగోడు నియోజకవర్గంను

# ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగియుండాలి

### -శ్రీసీతారామాంజనేస్వామి అలయంలో అన్నదానం

### -అలయ కమిటి అధ్యక్షులు గొల్లగొపు సాయిలుయాదవ్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగియుండాలని శ్రీ సీతారామాంజనేయస్వామి అలయ కమిటి అధ్యక్షులు గొల్లగొపు సాయిలుయాదవ్ అన్నారు. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపు శాంతినగర్లో శ్రీ సీతారామాంజనేయస్వామి అలయ కమిటి అధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఏడాది అన్నదానం చేయడం ఎంతో సంతోకంగా ఉందన్నారు. సుమారు 3వేల మందికి అన్నదానం చేశారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కూరగాయల దాతలు రాయపాటి



శ్రీనివాస్, వెంకటేశ్వర్లు(విటి), శ్రీనివాస్(బదర్) అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయ ప్రధానకార్యదర్శి ఇరువెంటి రవీందర్, కంచుగట్ల శ్రీనివాస్, అలయ అర్చకులు శ్రీమాన్ కొండపాక వెంకటాచార్యులు, సీతారాములు, సైదులు, సైదాచారి, అంజయ్య, విష్ణు, మందడి లక్ష్మమ్మ, మాధవరావు, జనార్ధన్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన (పి డీ) శేఖర్ రెడ్డి

*.మాడుగులపల్లి, ఏప్రిల్ 07ప్రభాతవార్త.*

మండలంలోని "గారకుంటపాలెం"లోగ్రామంలో సోమవారం నాడు, డీఆర్డీఏ సెర్ప్ ఆధ్వర్యంలో, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని(పీపీసీ )" జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి(డీఆర్డీఓ ) వై.శేఖర్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు ,ఈ సందర్భంగా రైతులను, కోనుగోలు కమిటీ సభ్యులనుద్దేశించి పిడీ మాట్లాడుతూ రైతులందరు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని(ఎఫ్ ఎ క్యూ )తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్ధతు ధరను పొందాలని, కొనుగోలు కమిటీ సభ్యులు సీరియల్ ప్రకారం ఏఈవో సర్టిఫై చేసిన ధాన్యాన్ని మాత్రమే తూకం వెయ్యాలని, కొనుగులు చేసిన ధాన్యానికి మిల్లు నుండి ట్రక్ చిట్స్ తెచ్చుకుని ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసి డీ ఎమ్ ఆఫీస్ లో బిల్స్ సబ్మిషన్ చెయ్యాలని తెలియజేశారు,



కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్. డీఆర్ డీ ఎ డీపిఎమ్ డీఎస్ ఎన్ బెనర్జీ, ఏపీఎం బాషపాక చంద్రశేఖర్, ఆర్ ఐ నాగయ్య, సీసీ పి నాగయ్య, వివో అధ్యక్షురాలు శివలీల, ఏఈవో వేణుగోపాల్, విఓఏ సోమయ్య, మార్కెటింగ్ ఎస్ సి ఆర్ పి నాగలక్ష్మి మ్మ ,విఓఏ లు, సంఘబంధం కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులు హమాలీలు

## వేతనాలు ఇవ్వాలని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

*మాడుగులపల్లి, ఏప్రిల్ 07ప్రభాత వార్త*

మండలంలోని, ఒక్కొక్క గ్రామ పంచాయతీ పరిధిలో కార్మికులకు దాదాపు మూడు నెలల నుంచి ఏనిమిది నెలలుగా వేతన బకాయి ఉన్నాయని, మండల పలుమార్లు ఎంపీడీవో కు వినతిపత్రం అందచేసిన ఫలితం లేదని, ఎన్నికలకు ముందు గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి ఫిక్స్డ్ వేతనం 18000 ఇస్తామని హామీ ఇచ్చి ,ఇప్పుడు హామీలను తుంగలో తొక్కారని ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలు ఇవ్వకుండా ఇంకా కాలయాపన చేస్తే ఈ నెల 19 నుండి ఏ



క్షణమైనా సమ్మె చేయటానికి సిద్దంగా ఉన్నామని మండల గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం అధ్యక్షులు కొండేటి నర్సయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కంభంపాటి పరుశరాములు, గ్రామపంచాయతీ కార్మికులు వెంకటయ్య, శ్రీను జానయ్య ,సైదులు ,అర్జున్, చిట్యాల దాసు, చిట్యాల లింగయ్య ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్ధుల సమక్షంలో సన్మానం


*మాడుగులపల్లి, ఏప్రిల్ 07ప్రభాతవార్త*



మండలం లోని, కుక్కడం (ఎంపియూ పి ఎస్ )పాఠశాల లో, 2003 నుండి 2025 వరకు పాఠశాల విద్యార్థుల కు వంట చేస్తూ, పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రశంషలు అందుకొన్న వంట మనిషి బిక్షం, సైదమ్మ ల దంపతులకు సోమవారం నాడు పాఠశాలలో పూర్వ విద్యార్థుల శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమం లో, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి , పూర్వ విద్యార్థులు చక్రపాణి, నవీన్, శ్రవణ్, విజయ్, సతీష్, శేఖర్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన శంకర్ నాయక్ కు శుభాకాంక్షలు

*.మాడుగులపల్లి, ఏప్రిల్ 07ప్రభాత వార్త.*



ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఎంపికైన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్బంగా ఆయనకు మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ నాయకులు పుల్లెం ల నర్సింహా, సైదిరెడ్డి, కట్టా సిద్దార్ధ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు మొదలగు వారు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# మిర్యాలగూడ వార్త

## మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

### -ఎక్సైజ్ ఎస్ఐ రాఘవేందర్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 8న వాహనాలకు వేలంనిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ ఎస్ఐ ఐ.రాఘవేందర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను జిల్లా అధికారుల అదేశాల మేరకు బహిరంగ వేలం వేస్తున్నట్లు తెలిపారు. అసక్తి గల వారు వేలంలో వాహనాలను కొనుగోలు చేసుకోవచ్చునన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగియుండాలి

### -మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య

*మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగియుండాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ మల్లికంటి లక్ష్మయ్య అన్నారు. సోమవారం హైవే రోడ్లపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై మిర్యాలగూడ గ్రామీణ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ శరత్ చంద్రపవర్ అదేశాల మేరకు మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలో మిర్యాలగూడ డిఎస్పిరాజశేఖర్‌రాజు, రూరల్ సిఐ పిఎన్డి ప్రసాద్ అధ్వర్యంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై రోడ్డు సేఫ్టీ ప్రతినిధులు, డ్రైవర్లకు అవగాహన కల్పించి కమిటి వారు సూచించిన చర్యలను చేపట్టేందుకు రోడ్డు ఇంజనీరింగ్ విభాగానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ-2 సైదులు, పిసి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోషపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*



మిర్యాలగూడ ప్రాజెక్ట్ పరిధిలోని పోషణ్ పక్షం -2025 కార్యక్రమాలను ఈనెల 8 నుండి 22 వరకు అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లోతప్పనిసరిగా నిర్వహించాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత అన్నారు. సోమవారం స్థానికంగా అమె మాట్లాడుతూపోషన్ పక్షం 2025లో నిర్వహించాల్సిన వివిధ రకాల కార్యక్రమాలను 4 ప్రతిపాదిత థీమ్‌లగా నిర్వహించాలని, మొదటి వెయ్యి రోజులపైదృష్టి సారించి, లబ్దిదారుల మాడ్యుల్‌ను ప్రజాదరణ పొందాలన్నారు. సిఎంఎం, ఎస్ఎస్పి మాడ్యూల్ అమలు ద్దారా పోషకాహార లోపంనివారించాలన్నారు. పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి అరగ్యకరమైన జీవనశైలి మార్చేందుకు థీమ్‌లను అనురించి వివిధ రకాల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. భాస్వామ్య ప్రభుత్వశాఖలతో వివిధ కార్యక్రమాల నిర్వహణను సమన్వయం చేసుకోవాలని, పోషకాహార సూచికలను మెరుగుపర్చడం కోసం ప్రాజెక్ట్ పరిధిలో పోషకాహార కేంద్రీకృత అవగాహనను తీసుకొచ్చి చైతన్యం కలిగించాలన్నారు.

# హెచ్ సి యు భూములు యూనివర్సిటీకే అని ప్రభుత్వం ప్రకటించాలి

హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త : హెచ్ సి యు భూములను సెంట్రల్ యూనివర్సిటీకి చెందే లా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ప్రకటించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజ య నాయుడు అన్నారు. సోమవారం సిపిఐ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ భూముల కోసం విద్యార్థులు ఉద్యమిస్తుంటే వారిని పోలీసుల ద్వారా దాడు లు చేస్తూ అడ్డుకోవడం ప్రభు త్వానికి తగిన విధానం కాదని ఆయన అన్నారు. దేశ అత్యున్న త న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాల ను తెలంగాణ ప్రభు త్వం తప్పకుండా పాటించాలని భూములను హెచ్ సి యు పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని కోరా రు. 1975లో నాటి కేంద్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వమే రెండు వే ల ఎకరాల పైచిలుకు భూమిని హెచ్ సి యు భవిష్యత్తు అవస రాలకు ఇచ్చిందని కానీ హెచ్ సి



యు పేరు మీద భూములను రిజిస్ట్రేషన్ చేసుకోలేదని కానీ భూమి మొత్తం హెచ్ సి యు దే నన్నారు. రిజిస్ట్రేషన్ హెచ్ సి యు యూనివర్సిటీ పేరుతో లేదన్న చిన్న సాంకేతిక కారణం చూపుతూ రేవంత్ రెడ్డి సర్కారు భూమి ప్రభుత్వానిదని మేము అమ్ముకుంటాము లేదా ఇతర అవసరాలకు అభివృద్ధి చేసు కుంటామని చిలక పలుకులు పలకడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నా రు. ఒకవేళ అది నిజంగా హెచ్ సియు భూ మి కాకుండా ప్రభుత్వ భూమే అ యి అమ్మకూడదని హెచ్ సి యు యూనివర్సిటీ మరింతగా అభివృద్ధి చెందితే నూతన కో ర్సు లు వచ్చి భవిష్యత్తులో నూతన కట్టడాలు అవసర మై నప్పుడు హెచ్ సి యు యూనివ ర్సి టీ కి తిరిగి భూమి ఎక్కడ నుంచి తెస్తారని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో కార్పొరేట్ శక్తులకు భూమిని కట్టబెడితే కచ్చితంగా మనం కూర్చున్న కొ మ్మను మనమే నరుక్కున్న వాళ్ల మవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హెచ్ సి యు భూముల్లో నెమళ్లు, జింకలు దుప్పులతో పా టు 750 రకాల జీవ రాశులు ప్రకృతి సిద్ధమైన వందలాది చెట్లు ఇతర నీటి వసతులు ఉన్నాయని తెలియ జేశారు. హెచ్ సి యు విద్యార్థుల భవిష్యత్తు, హైదరా బాద్ విద్యా భివృద్ధి ని దృష్టిలో పెట్టుకొని హెచ్ సి యు భూములు యూని వర్సిటీ కే చెందేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంక టేశ్వర్లు బీసీ విద్యార్థి సమాఖ్య జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, జక్కు ల రమణ తదితరులు ఉన్నారు

# 14 వ వార్డులో సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

హుజూర్ నగర్ టౌన్, , ప్రభాతవార్త : హుజూర్నగర్ పట్టణంలో 14వ వార్డుకు చెందిన బైరం వెంకయ్య అనారోగ్యంతో బాధపడుతుండ గా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ 60 వేల రూపాయల చెక్కు మం జూరు కాగా సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లి కార్జున రావు, వార్డ్ ఇంచార్జ్ కోలపూడి యోహాన్ ల ఆధ్వర్యంలో అందించడం జరిగింది. కార్యక్రమంలో తన్నీరు మ ల్లికార్జున్ రావు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఆసరాగా ఇచ్చి ఆదు కుంటుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య భీమా పథకం ద్వారా పేదలకు వైద్యం కింద రూ 10 లక్షల వరకు అన్ని కార్పొ రేట్ హాస్పటల్లో వైద్యం అంది స్తున్నారని సద్వినియోగం చేసుకోవా లని కోరారు. గత మున్సి పల్ ఎన్నిక ల్లో 14వ వార్డు నుంచి పొత్తులో భాగం గా సిపిఎం పార్టీ అభ్యర్థి ని నిలబెట్టిన ఇక్కడున్న ఇంచార్జ్ యోహాన్ పార్టీ నాయకులు అందరూ సమిష్టిగా కలిసి గెలిపించారని అన్నారు. పార్టీని నమ్ము కుని కష్టపడ్డ వారికి ప్రతి విషయంలో తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలిపారు. త్వర లో అర్హులైన పేద లందరికీ ఫణి గిరి గట్టు వద్ద సింగిల్ బె డ్ రూమ్ ఇల్లు అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో పెద్దారపు రామ కృష్ణ, దుగ్గి సైదులు, కోల్లపూడి కాంత య్య, మామిడి అశోక్. కోల్లపూడి ప్రవీ ణ్, కుడితోటి నిఖిల్, ముచ్వా బాబు, ముచ్వ నరేష్, ఎడవల్లి



వీరబాబు, సలి గంటి గణేష్, కుడితొట్టి ఏసు అంతటి నరసయ్య, కోల్లపూడి మనో జ్, జగదీష్, ఇస్మాయిల్, రాధా, జ్యో తి, కాంతమ్మ రోజమ్మ, చిన్న పార్వతి, వెంకమ్మ, కమల, సువార్త, వరమ్మ, విజయ్ రాణి, మాదా రాణి, నిర్మల, పద్మ, శ్రీవిద్య, చిలక మంగమ్మ, సుజాత, భాగ్యమ్మ, సుధాకర్, పార్వతి, లింగయ్య, మరియమ్మ, పాల్గొన్నారు

# ఐ ఎన్ టి ఎస్ ఓ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

నేరేడుచర్ల ఏప్రిల్ 7 ప్రభాతవార్త జాతియ స్థాయిలో నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించి బహుమతులు గెలుపొందారని పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ సోమవారం తెలిపారు, పాఠశాలకు చెందిన నాలుగవ తరగతికి విద్యార్థిని సిహెచ్ భవిత ఎస్ టి ఎస్ ఓ మొదటి బహుమతి ట్యాబు గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికేట్ రెండవ బహుమతి 9వ తరగతికి విద్యార్థి ఏ జాన్ పాల్ ఈ టి ఎస్ ఓ లో రెండవ బహుమతి గోల్డ్ మెడల్ , మెరిట్ సర్టిఫికెట్ మూడవ బహుమతి ఎంటీఎస్ ఓలో ఆరవ తరగతికి చెందిన ఎం లాస్య గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ నాలుగవబహుమతి ఏడవ తరగతికి చెందిన వై సంతోష్ కుమార్ ఎంటిఎస్



ఓ లో గోల్డ్ మెడల్ , మెరిట్ సర్టిఫికెట్ ఐదవ తరగతికి చెందిన షేక్ అయాన్ ఎస్ టి ఎస్ ఓ లో గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ ఐదవ బహుమతి 8వ తరగతికి చెందిన బి గ్రీష్మ ఈ టి ఎస్ ఓ లో గోల్డ్ మెడల్ , మెరిట్ సర్టిఫికెట్ నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ లో మొత్తం 78 మంది విద్యార్థులు ప్రతిభ కనపరిచారని ఇందులో ఉన్నత పాఠశాల విద్యార్థులు 33 మంది ప్రైమరీ విద్యార్థులు 45 మంది హైస్కూల్ విద్యార్థులు ఎంటీఎస్ఓలో 13 మంది ఎస్టిఎస్ ఓ లో 8 మంది జి టి ఎస్ ఓ లో 4 మంది ఈ టి ఎస్ ఓ లో 8 మంది ప్రైమరీ విద్యార్థులు ఎంటీఎస్ లో 19 మంది ఎస్ టి ఎస్ ఓ లో 5 మంది ఈవీఎస్ఓలో 5 మంది ఎంఈటిఎస్ ఓ లో 16 మంది ప్రోత్సా హక బహుమతి గోల్డ్ మెడల్ , మెరిట్ సర్టిఫికెట్ వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య డిజియం సుధాకర్ ఆర్ఐ సుజిత కోఆర్డినేటర్ నాగేశ్వరరావు హై స్కూల్ డీన్ విజయకృష్ణ హై స్కూల్ ఒలంపియాడ్ ఇన్ చార్జి ఎన్ నరేష్ చారి ప్రైమరీ ఒలంపియాడ్ ఇన్ చార్జి కే నళిని ఉపాధ్యాయ బృందం అభినందించారు

# కన్నుల పండువగా సీతారాముల పవళింపు సేవా ఉత్సవం

మేళ్లచెరువు ఏప్రిల్ 7 ప్రభాతవార్త స్థానిక శ్రీసీతారామాలయంలో, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో గల రామాలయాల్లో సోమవారం సీతారాముల పవళింపు సేవా ఉత్స వములు, డోలోత్స వ కార్యక్రమాలు కను ్నలపండువగా జరిగాయి. పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భ జనలు,





కీర్తనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణు వర్ధనశర్మ, శివధను ంజయ శర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, జోష్యుల శ్రీరామచంద్ర మూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నా రు.

## హుజూర్ నగర్ వార్త



# మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు

గరిడేపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :



మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులకు సోమవారం మానసిక వికాసం విద్యార్థుల భవితవ్యం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ మానసిక శాస్త్ర నిపుణులు డాక్టర్ స్రవంతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు ఎలా రాయాలి, ఎదురైన సమస్యలను ఎలా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలి, దీంతోపాటు ప్రతి విద్యార్థి మానసిక స్తైర్యాన్ని ఏ విధంగా పెంపొందించుకోవాలని అంశంపై ఆమె అవగాహన కల్పించారు. విద్యార్థులతో మమేకమై, వారిలో ఉన్న చిన్న భయాలను పోగొట్టి, ఒత్తిడి లేని జీవితాన్ని ఎలా కొనసాగించాలో ఆమె వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె ప్రసన్నకుమారి మాట్లాడుతూ పరీక్ష అంటే భయంతో కాకుండా ఇష్టంతో చదివితే భవిష్యత్తు బాగుంటుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కందుల శివకృష్ణ, విష్ణువర్ధన్, శైలజ, శాంతి ప్రియ, దామ్లా, మల్లిఖార్జున్ రెడ్డి, అనిల్, రమేష్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్ 07,ప్రభాతవార్త:



మండలంలోని వేపలసిం గారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రా లను సంఘచైర్మన్ ఊరే రాధాకృష్ణా రావు వేపలసింగారం, మిట్టగూడెంల లో సోమవారం ప్రారంభించారు. మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమశాతం 17కన్నా తక్కువగా ఉండే విధంగా ఆరబెట్టి, తాలు లేకుండా తూర్పారపట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చక్కర వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు చిలికేశ్వరపు నాగరాజు, మసిరెడ్డి వెంకటరెడ్డి, సారెడ్డి సీతారాంరెడ్డి, కర్ణ కుమారి, బూషిపల్లి మల్లారెడ్డి, రైతులు, కార్యదర్శి తుమ్మల వీరబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ ఆరోగ్యం ఆరోగ్యకర సమాజానికి పునాది

హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:



ప్రపంచ ఆరోగ్యదినోత్స వం సందర్భంగా లింగగిరి పిఎచ్‌సి లో తల్లి-బిడ్డ ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్యం వ్యక్తులకే కాక మొత్తం సమాజ శ్రేయస్సు కు ఆధారమని, ఆరోగ్యకరమైన తల్లి ఆరోగ్యకరమైన తరానికి జన్మనిస్తుందన్నారు. ప్రజలు తమ జీవన శైలిలో మార్పులను చేసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని సంపాదించుకొని సంతోషంగా జీవించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ నూర్జహాన్ బేగం, సూపర్వైజర్ చల్ల పద్మ, ఇందిరాల రామకృష్ణ, అలివేలు స్వరూప, లక్ష్మి, నర్సి ంగ్‌ఆఫీసర్ మరియమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు ఏప్రిల్ 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం మహన్యాసపూర్వక ఏకాదశ రు ద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, మంగళ హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత ్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకె ల నరి ్సంహారెడ్డి, ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు

# కలెక్టర్ కు బేగంపేట రైతులు ఫిర్యాదు

రాజాపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజపేట మండలం కార్యదర్శి చిగుర్ల లింగం ఆధ్వర్యంలో సోమవారం రాజపేట మండలంలోని బేగంపేట గ్రామ రైతులు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కి మెమోరాండం అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గంధమల్ల రిజర్వాయర్ కింద కాలువల కోసం బేగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 80ఎకరాల భూమి ఇరిగేషన్ ఖాతాలో వెళ్లిపోగా ఆరు సంవత్సరాల క్రితం ఇట్టి భూమి రైతు ఖాతా నుండి భూమి ఇరిగేషన్ ఖాతాలకు వెళ్ళిందని రైతులకు ఇలాంటి పరిహారం రాలేదన్నారు. అప్పటి నుండి వివిధ రూపానా పోరాటం చేస్తూనే ఉన్నామని అయినప్పటికీ రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి పరిహారం అందలేదన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బేగంపేట రైతులు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ని కలిసి తమ బాధలు తెలుపుకోగా ఆయన సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులకు విషయం తెలియజేస్తారన న్నారు. సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడుతూ రైతులకు డబ్బులు వద్దని భూమి కావాలన్నారు. తీ బేగంపేట రైతుల భూమి వచ్చేంతవరకు పోరాటం చేస్తూనే ఉండాలని ఉంటామని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్కా



వెంకటేశం, మూల పోచయ్య,మూల మల్లేశం, ఒగ్గు కరుణాకర్, రైతులు పగడాల శివశంకర్, బిచ్చాల ప్రభాకర్, ఒరుగంటి లచ్చులు, ఒరుగంటి యాదగిరి, నీల ఉప్పలయ్య, రాగుల బిక్షపతి, మూర సత్తిరెడ్డి, నగరం కలమ్మ, ఒరుగంటి సత్తమ్మ, ఆకుల పద్మ, మూల రాములు, పోతరమైన సత్తయ్య,బోగ శ్రీను, బోడ పట్ల యాదగిరి సుమారు 25 మంది రైతులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.




## చిన్నం సాధనకు డాక్టరేట్ పట్టా

౨ రాజపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



రాజపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకులు చిన్నం శ్రీశైలం మనుమరాలు సాధన డాక్టరేట్ పట్టా పొందారు.సోమవారం రాజపేట విలేకరు లతో మాట్లాడారు. 2019 బ్యాచ్ కు చెందిన చిన్నం సాధన చిన్నం వెంకటరమణ పుష్పలతల రెండవ కూతురు. హైదరాబాద్ మల్లారెడ్డి కళాశాలలో బిడిఎస్ పూర్తిచేసుకుని సజ్జనార్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందినట్లు చెప్పారు. మరో రెండు సంవత్సరాల కాలం పాటు పీజీని పూర్తి చేసి మండల ప్రజలకు పేదవారికి సేవనందించనున్నట్లు తన తండ్రి, తాతల ఆశయ సాధన కోసం తన డాక్టర్ వృత్తిని కొనసాగించినట్లు చెప్పారు. గ్రామీణ ప్రజలకు సేవచేసే భాగ్యం కలగనిందని డాక్టర్ సాధన చెప్పారు. డాక్టర్ సాధనను అన్ని పార్టీల నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అభినందించారు.

## టిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బార్ గేట్ ఏర్పాట్లు




భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:-

పురపాలక కేంద్రంలోని మార్కండేయ నగర్ ప్రకాష్ నగర్ కాలనీల రోడ్డుకిరువైపులా ప్రమాదాలు జరగకుండా టిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు తడక రమేష్ ఆర్థిక సహాయంతో బార్ గేట్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు, కో ఆప్షన్ సభ్యులు జల్ది నర్సింహా, కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, కార్మిక సంఘం మాజీ అధ్యక్షురాలు మెరుగు శశికళ, కార్మిక సంఘం డైరెక్టర్లు గుండు రాజేశ్వరి ,గుర్రం హేమలత ,కాంగ్రెస్ నాయకులు కూరపాటి బాబు, కూరపాటి వెంకటేష్ ,జోగు శ్రీనివాస్, పెండం పాండు, గుండు నవీన్, రుద్ర చంద్రప్రకాష్ టి ఆర్ యువసేన అధ్యక్షులు ప్రవీణ్, నరసింహా, మైల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి షెడ్ నిర్మాణం



భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:-

మండల పరిధిలోని కనుముక్కుల గ్రామంలో స్మశాన వాటికలు విశ్రాంతి షెడ్డును శ్రీ శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం చైర్మన్ కోట మల్లారెడ్డి పుష్పలత దంపతుల లక్ష 30 వేల రూపాయలు సొంత నిధులతో నిర్మించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాక నర్సింహ, సామల నర్సిరెడ్డి , వెలమ యాదిరెడ్డి, కోట సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభినయ యూత్ కు గ్లోబల్ ఎక్స్లెన్స్ అవార్డు

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:-



ఫెడరల్ రీసెర్చ్ అండ్ రికగ్నిషన్ కౌన్సిల్ సంస్థ వాళ్లు నిర్వహించిన గ్లోబల్ ఎక్సెలెన్స్ అవార్డును మున్సిపల్ కేంద్రానికి చెందిన అభినయ యూత్ అసోసియేషన్ ఉత్తమ సామాజిక సేవ అవార్డును ఎంపికయ్యారు, ఈ అవార్డు మాజీ మంత్రి టి హరీష్ రావు చేతులమీదుగా అందుకున్నారు. యూత్ అధ్యక్షులు జోగు రవీందర్ మాట్లాడుతూ.... సామాజిక సాంస్కృతిక సేవా కార్యక్రమాల్ని గుర్తించి మాకు ఈ అవార్డు అందించిన ఎఫ్ ఆర్ ఆర్ సి వాళ్లకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ 2018లో యూత్ ఏర్పాటుచేసి మొదటిసారి పేద కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడంతో మొదలైన మా ప్రయాణం పేద ప్రజలకు మరింత సహాయం చేయాలని ఆలోచనలో ఇప్పటివరకు 25 కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం జరిగిందని అన్నారు.

## ఉపేందర్‌కు సన్మానం



రాజాపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే సంత తై బజార్ వేలంపాట సోమవారం నిర్వహించారు. రాజపేటలోని మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు వేలంపాట నిర్వహించగా కాకర్ల ఉపేందర్ అనే వ్యక్తి 1,04,500 రూపాయలకు తై బజార్ వసూలు హక్కులను దక్కించుకున్నారు. డి ఎల్ పి ఓ నిర్ణయించిన ఉజ్జయింపు ధరకు సరిపడా వేలంపాట రావడంతో కాకల్ల ఉపేందర్ కు హక్కులు కల్పిస్తూ నిర్ణయించారు. వచ్చే సంవత్సరం మార్చి 31 వరకు వసూలు చేయాలని చెప్పారు.గ్రామ పంచాయతీ నిర్ణయించిన దరకి తై బజారు వసులు చేయాలన్నారు. ఈ వేలంలో మండల పంచాయతీ అధికారి కిషన్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పెద్దలు, గ్రామ ప్రజలు, పత్రిక విలేకరులు, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయిపల్లి లో పాఠశాల క్రీడా స్థలాన్ని కాపాడాలి



తుర్కపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని పౌఠశాల క్రీడా స్థలాన్ని కాపాడాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు .సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో దేవరుప్పల ఎల్లయ్య ,ఎరుకల స్వామి గౌడ్, ధ్యాన బోయిన వెంకటేశం, గుంటి మల్లేశం, పాల్గొన్నారు

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

రాజాపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



లంబాడ హక్కుల పోరాట సమితి..అరెస్టులతో ఉద్యమాన్ని ఆపాలని చూస్తే ఉప్పెనల ఉద్యమాన్ని రాష్ట్రమంతాట ఉదృతం చేస్తాం ఖబర్దార్ పాలకులారా అంటూ రాజపేట మండల లంబడా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు భూక్యా శ్రీకాంత్ నాయక్ హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్ గిరిజన గిరిజన కార్యాలయం ముట్టడి కి బయలుదేరుతుండగా పోలీసులు అరెస్ట్ చేసిన సందర్భంగా మాట్లాడారు. 10 శాతం ఉన్న గిరిజన ప్రజలను గౌరవిస్తూ క్యాబినెట్లో బంజారాలకు మంత్రి ఇవ్వాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి రాజకీయ పార్టీల కుతంత్రాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల ఉపాధ్యక్షుడు మాలోత్ రామ్ కుమార్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, మండల కోశాధికారి మూడవత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి నమిల కేదారి సాయం



రాజాపేట, ఏప్రిల్ 7 ప్రభాతవారన్త

రాజుపేట గ్రామం పెరికవాడలో ఇటీవల మరణించిన నరిశెట్టి బాలకర్ణ కుటుంభానికి స్వాతీ చికెన్ సెంటర్ కేదారి గౌడ్ సోమవారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఐరెనీ నవీన్, గొల్లైన స్వామి, పిండికూర మహేశ్, గౌటే సాయి, పిండికూర చింటు, ఉప్పరి గణేష్, దాసరి బబ్లూ, దిడ్డి అవినాష్, గౌటే భాస్కర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నమిల కేదారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చండూరు రూరల్,7ఏప్రిల్,ప్రభాతవార్త:

రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంవద్దకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని డిసిసిబి డైరెక్టర్ ,రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న అన్నారు.రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో కస్తాలలో గల రైతు వేదికనందు పిపిసి కస్తాల (దొడ్డురకం) కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ - ఏ కు రూ. 2302 ,గ్రేడ్-బికు రూ.2300లు పొందాలన్నారు.రైతులు తమ వడ్లను దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు.నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందాలని, అలాగే వడ్లను కేంద్రానికి తీసుకువచ్చేటప్పుడు రైతు ఆధార్‌కార్డు,బ్యాంకు పాస్‌పుస్తకం,భూమి పాస్ పుస్తకం ఒకే రైతువి కేంద్రంలో సమర్పించాలన్నారు.తేమ 17శాతంలోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు.రైతులు తమ ఆధార్‌కార్డుకు ఫోన్ నెంబర్ తప్పకుండా లింక్ చేసుకొని ఉండాలని అన్నారు.రైతులు తమ పంట నమోదు వరి అని ఉన్నదోలేదోననని ఏఈవో వద్ద సరిచూసుకోవాన్నారు.ఈ కార్యక్రవంలో ఎంపిడివో బండారు యాదగిరి,డిటి నిర్మల,ఏవో చంద్రిక,ఏఈవో భార్గవి,రైతుసేవా సంఘం డైరెక్టర్లు కట్ట భిక్షం,మొగుదాల దశరథ,బనావత్ ఘూంసిరామ్,సంఘం సెక్రటరీ పాల్వాయి అమరేందర్ రెడ్డి, భూతరాజు ఫణీంద్రకుమార్ ి నాతాల వనజ విష్ణువర్ధన్, ఉరుగుండ్ల వెంకన్న,పంగ రామకృష్ణ,పందిరి రాధ,మేకల సాగర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### ప్రజావాణికి 50 దరఖాస్తులు

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశమందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి రాంబాబుతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈరోజు జరిగిన ప్రజావాణిలో మొత్తం 50 ఫిర్యాదులు సమర్పించారని, శాఖల వారిగా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క తీమ్ "ఆరోగ్యకరమైన ప్రారంభం ఆశాజనక భవిష్యత్తు" తల్లులు మరియు నవజాత శిశువులు ఆరోగ్యం, మనుగడను మెరుగు పరచడంపై దృష్టి పెడుతుందని కలెక్టర్ తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి బాడీ చెకప్ చేసుకోవాలని ,మనం తినే ఆహారం బట్టి మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం గురించి ,గుడ్ హ్యాబిట్స్ పై ప్రజలకు తెలిసే విధంగా ప్రచార కార్య క్రమాలు నిర్వహించాలని కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వం కూడా ప్రజా ఆరోగ్యం పై పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లోని అన్ని శాఖల ఉద్యోగుల కొరకు కలెక్టరేట్లో హెల్త్ క్యాంపు నిర్వహించి అందరి ఆరోగ్య పరీక్షలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎండాకాలం సందర్భంగా ఎండలు బాగా ఉన్నాయని అందరూ క్యాప్స్ ధరించాలని ఎక్కువగా ఫ్లూయిడ్స్ వాడాలని ఉద్యోగులు తమ వెంట వాటర్ బాటిల్స్ తప్పక ఉంచుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద , పనికి ఆహర పథకం జరిగే ప్రాంతాలలో కూలీలకు తప్పక త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్, స్కూల్స్ ,అంగన్వాడి కేంద్రాలు అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పాలన అధికారులుగా పనిచేయడానికి ఆసక్తి కలిగిన మాజీ విఆర్వోలు, వీఆర్ఏలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తేజస్ తెలిపారు. ప్రజావాణిలో



ప్రజల నుండి వచ్చిన విన్నపాలను పరిష్కరించడంలో కొన్ని శాఖలు తగు చర్యలు తీసుకోవడం లేదని, మొత్తం జిల్లాలో ఇప్పటివరకు ప్రజావాణి ద్వారా 3462 దరఖాస్తులు రాగా వాటిలో 2780 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని 682 దరఖాస్తులు వివిధ కారణాల వల్ల పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా డిపిఓ 89, ఎంప్లాయిమెంట్ అధికారి 22 డిటిడిఓ 13 దరఖాస్తులు పోలీసు శాఖ వారి 52 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రజావాణిలో ఆరు దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అధికారులు ప్రజల నుండి వచ్చిన విన్నపాలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై నిషేధం కలెక్టరేట్ లోని అన్ని శాఖలు అమలు పరచాలని ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణాన్ని కలుషితం చేస్తాయి అలాగే వన్యప్రాణాలకు ప్రమాదం కలిగిస్తాయి కావున ప్లాస్టిక్ నిషేధాన్ని అందరం అమలుపరచాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్ కుమార్, జెడ్పిసిఈఓ వివి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్, డిఎంహెచ్వో కోటాచలం, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిటిడిఓ శంకర్ ,డి సి ఓ పద్మ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీష్ రెడ్డి, ఈడీఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ,ఇండస్ట్రియల్ అధికారి సీతారాం నాయక్ ,ఫిషరీస్ అధికారి నాగులు నాయక్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా పట్టాభిషేక మహోత్సవం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీసీతా రామ చంద్ర స్వామి వారి నవరాత్రి ఉత్సవములు పురస్కరించుకొని సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవాన్ని మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు ధరూరీ రాఘవచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహించి, భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా ఈ పట్టాభిషేక మహోత్సవాన్ని కన్నుల పండుగ గా నిర్వహించారు.కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, సురేఖ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిషేక మహోత్సవాన్ని భక్తులకు అర్చకులు వివరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రేమలత ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, హైమావతి, కోశాధికారి సోమ అశోక్, శోభ దంపతులు, కమిటీ సభ్యులు కర్నాటి రవి, కుక్కుడపు శ్రీనివాసు,సోమ సుమన్,షీలా శంకర్ , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు

### ప్రమాదాలు జరగకుండా సహకరించాలి

### ఎస్పీ నరసింహ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

రైతులు రోడ్లపై ధాన్యము ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని, రైతులు ధాన్యం రోడ్లపై ఆరబోయడం ప్రమాదకరమని ఎవరు కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయవద్దని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో అన్నారు. ధాన్యం ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు అన్నారు. కావున రైతులు గమనించి సహకరించాలి అన్నారు. గత సంవత్సరం యువకుడు ద్విచక్ర వాహనం పై రాత్రి సమయంలో చివ్వెంల నుండి వట్టిఖమ్మంపాహడ్ వైపు వెళుతుండగా రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యం గమనించక ప్రమాదానికి గురై ఒకరు మరణించారు, తుంగతుర్తి



పరిధిలో వెలుగుపల్లి స్టేజి వద్ద ఆరబోసిన ధాన్యం కప్పను గమనించక రాత్రి సమయంలో ద్విచక్ర వహనదారుడు ప్రమాదానికి గురై ఒకరు మరణించారు. సూర్యాపేట రూరల్ పరిధి బాలెంల వద్ద కూడా ఇలాంటి ప్రమాదానికి గురై వ్యక్తి చనిపోయారు అని ఎస్పి గుర్తు చేశారు. కొన్ని ప్రమాదాల్లో వ్యక్తులు గాయాలపాలయ్యారు అన్నారు.ధాన్యం అరబోయడం వల్ల ప్రమాదాలు జరిగి ఎవ్వరూ ప్రాణాలు కోల్పోవద్దు అని కోరారు, కావున రైతులు గమనించి రోడ్లపై ధాన్యం. ఆరబోయవద్దు అని విజ్ఞప్తి చేశారు. పోలీసు సూచనలు పాటిస్తూ సహకరించాలి అన్నారు. పోలీసు అధికారులు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి, రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపి రెడ్డి తెలిపారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వారు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో సాధకులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అనే నినాదానికి కట్టుబడి పని చేయాలన్నారు .అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే కొంతవరకైనా ఒక గంట ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. లేనిచో ఉబకాయం, బద్ధకం, నీరసం, మధు మోహం, బిపి, క్యాన్సర్ , కీళ్ల నొప్పులు మొదలగు వంటి రోగాలకు గురి కావలసి వస్తుందన్నారు. వాటికి దూరంగా ఉండాలంటే ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు యోగా తో పాటు సరైన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా జీవించగలుగుతాం అని తెలిపారు. మన ఆరోగ్యం మీద మనకు తప్పని సరి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పాత సామెత నూటికి నూరు పాళ్ళు నిజం కావాలంటే యోగా చేయాలన్నారు.ప్రస్తుత పరిస్థితులలోప భయం లేకుండా ఏదైనా తినగలగడం దాన్ని జీర్ణించుకో గలగడం, హాయిగా నిద్రపోవడ మే మనిషి కి నిజమైన ఆస్తి అన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షి ంచుకున్న వారే అదృష్టవంతులనీ,మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంకోసం యోగా నిత్య సాధన చేయండి ఆరోగ్యంగా ఉండండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాదభాస్కర చారి వీ .లింగయ్య, వేల్పుల సుధాకర్ ,ఓ లింగయ్య ,బాణాల శ్రీనివాస్, మంజుల, పద్మ, గోరంట్ల శ్రీనివాస్, మొదలగు సాధకులు పాల్గొన్నారు.

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ

*ప్రభాతవార్త, నడిగూడెం ,(సూర్యాపేట)*

శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సూర్యాపేట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సీతారామ పురం లో గల శ్రీ కార్యసిద్ధి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరుగు సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం కొరకు వాసవి క్లబ్ కోశాధికారి లకుమారపు పద్మజ నివాసం నుండి స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాల బియ్యము ,పువ్వులు, పండ్లు, పసుపు కుంకుమలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనిత అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి, సెక్రటరీ పాలవరపు భవాని, వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరి కవిత,చల్ల భారతి, గోసేవ డిస్ట్రిక్ట్ ఇన్చార్జి మిట్టపల్లి రమేష్, జూలకంటి నాగరాజు,సంధ్య, పబ్బతి పద్మావతి వాసవి వనితలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెతులు సద్వినియోగం చేసుకోవాలి

*మోతె.. ఏప్రిల్ 7 ప్రభాత వార్త.*



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. సోమవారం అధికారులతో కలిసి మండల పరిధిలోని కూడలి, బిక్య తండ, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరబెట్టిన నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి లావణ్య , ఆర్ ఐ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,రెతులు, తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లేకుండా సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి

భువనగిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 59 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరిం చాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 38, మున్సిపాలిటీ 7, జిల్లా పంచాయతీ శాఖ



7, వైద్య శాఖ 2, సర్వే ల్యాండ్స్ , విద్య , వ్యవసాయ, హౌసింగ్, లీడ్ బ్యాంకు, శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు.అనంతరం మన జిల్లాకు సంబంధించి స్టేట్ ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి డిస్పోజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# పోస్టులను, బ్రోచర్లను ఆవిష్కరించిన రెవిన్యూ అదనపు కలెక్టర్

భువనగిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



:సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో 202425 సంవత్సరంలో వరి పంటకు ప్రకటించబడిన కనీస మద్దతు ధర, రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ వాల్ పోస్టర్, బ్రోచర్లను రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతుల పొందాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభరాణి, మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, జిల్లా పంచాయతీ అధికారి సునంద తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

చౌటుప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి రోడ్డులో గల పెద్ద మోరీ స్థలాన్ని ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ అక్రమంగా మోరీని ఆక్రమించుకుని కట్టడాలు చేపట్టిన వారిని వెంటనే తొలగించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు సామాజిక కార్యకర్తలు గుంటోజు ఆంజనేయచారి, మైలారపు రాఘవేంద్రులు ఫిర్యాదు చేశారు. గత 20 రోజుల నుంచి మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారే తప్పా తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వారు పేర్కొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

మోతె.. ఏప్రిల్ 7 ప్రభాత వార్త.

.లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో మండలంలోని రాఘవపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 80 మందికి కంటి పరీక్షలు చేసి వారికి అవసరమయ్యే మందులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆప్తమాలజిస్ట్ బి.స్వాతి , క్యాంపు ఆర్గనైజర్ బోనాల వీరేందర్ చారి, సూర్యాపేట స్పందన క్లబ్ సభ్యులు ఉన్నం సత్యనారాయణ, గుంటకండ్ల ముకుంద రెడ్డి, వెంకట్ రెడ్డి, అహ్మద్ అలీ, జోన్ చైర్ పర్సన్ తంగేళ్ల లక్ష్మీ క్రాంతరెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

### దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

భువనగిరి రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



:అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాలకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల పట్ల నిరక్ష ్యం వహిస్తున్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు అధికారంలోకి చేస్తే అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాల సమస్యలు పరిష్కరిస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చే పదిహేను నెలలు గడుస్తున్నప్పటికీ హామీలు నెరవేర్చలేదని అన్నారు. ఎప్పటికైనా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వర్ రమాకుమారి,నాయకులు చంద్రకళ,లలితా,లక్ష్మీ మ్మ,టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# భువనగిరి రూరల్ 04మహిళలు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త



:ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాఖి మనోహర్ ఆధ్వర్యం లో సోమవారం అవగాహన సదస్సు, పట్టణ కేంద్రంలోని వెటర్నరీ మీటింగ్ హాల్ లో వైద్యాధికారులు, సూపర్వైసర్స్, ఆరోగ్య, ఆశ కార్యకర్తరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డా ఖిమనోహర్, మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (జూబీవీ) 2025 సంవత్సరం "ఆరోగ్యకర ఆ్నరబాలు ఆశాజానాక భవితవ్యాలు" అనే నినాదం తో ప్రజల్లోకి వెళుతున్నట్లు తెలిపారు.జిల్లా మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాఖి యశోద మాట్లాడుతూ ప్రాథమిక విధిలో ఒక స్త్రీ తన ప్రాణం కోల్పోవడానికి మించిన బాధాకరమైన విషయం మరొకటి ఉండదు.న్యాయమైన ప్రసూతి సంరక్షణ పొందడం ప్రతి స్త్రీ ప్రాథమిక మానవ హక్కు. స్త్రీకి సురక్షి త గర్భధారణ, ఆరోగ్యకర ప్రసవం ప్రాథమికహక్కు.ఆరోగ్యకరంగా పుట్టిన బిడ్డ, ఆరోగ్యవంతమైన బాలికగా,కౌమార బాలికగా, యువతిగా మారుతుంది. ఆరోగ్యవంతంగా యువతి, ఆరోగ్యకరమైన బిడ్డకు, ఆరోగ్యకర బాలింతగా జన్మనిస్తుంది. ఇది ఒక చక్రంలాంటిది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారులు డా. శిల్పిని జిల్లా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రోగ్రాం అధికారి, డా రామకృష్ణ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి,డా యశోద, మాత శిశు సంరక్షణ అధికారిడా వీణ, జిల్లా శిక్షణ అధికారి,డా సుమన్కళ్యాణ్, అసంక్రమిత వ్యాధుల నివారణధికారి , వైద్యధికారులు, వసంత కుమారి, హెల్త్ ఎడ్యుకేటర్,సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్, సత్యవతి, సూపర్వైసర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెప్పోత్సవము

చౌటుప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామ, లక్ష్మణ, హనుమంతుల ఉత్సవమూర్తుల చక్రస్నానంతో ఉత్సవాలు ముగిశాయి. కళ్యాణోత్సవాలకు సహకరించిన దాతలు, తరలి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి ధన్యవాదాలు తెలిపారు. ధర్మకర్తలు కాంసెట్టి చంద్రశేఖర్‌గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి, తూర్పాటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ సభను జయప్రదం చేయండి


చౌటుప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్‌రావు అధ్యక్షతన ఈ నెల 15న హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని బీసీ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు ఛలో ఎగ్జిబిషన్ గ్రౌండ్ సభ విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనకకు నెట్టివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామనగోని శంకర్, తాడూరి శిరీష పరమేష్, గోద మల్లికార్జున్, వద్దేపల్లి దశరథ, దుడుకు గోవర్ధన్, గట్టు మొగులయ్య, తెలంగాణ యాదవ సంఘం ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్, జెల్లా రమేష్, ఉష్కాగుల నాగరాజు, గోద పెద్ద లింగస్వామి, జిట్టా జనార్దన్, మునుకుంట్ల శివ, రావుల శంకర్, రావుల మల్లేశం తదితరులున్నారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నాయకులు

చౌటుప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



శాసన మండలి సభ్యునిగా సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి మండలి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ప్రజా సమస్యలపై మండలిలో తమ గొంతు విప్పి వాటి పరిష్కారం కోసం పాటుపడే అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బచ్చనగోని గాలయ్య, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్దె శ్రీనివాస్, పగిళ్ల మోహన్‌రెడ్డి, టంగుటూరు రాములు, రొండి నర్సింహ, కొండూరు వెంకటేశం, అశోక్ తదితరులున్నారు.

# గుండాల మండలాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతా

## ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే

*గుండాల, ఏప్రిల్ 7 ప్రభాత వార్త :*





సాగునీటి వనరులులేక ఎడారిగా మారిన గుండాల మండలానికి సాగునీటి వనరులు రప్పించి సస్యశ్యామలంగా తీర్చి దిద్దుతానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం అయన గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రక్క ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. దేవాదుల ప్రాజెక్టు కాలువల ను సకాలంలో పూర్తిచేసి రాబోయే రోజుల్లో గుండాల మండలానికి సాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.వేసవి సీజన్ లో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు.గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి సమస్య తలెత్తితే తక్షణమే ఆ గ్రామంలో అద్దె బోర్లను లీజు తీసుకొని నీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు సూచించడం జరిగిందన్నారు .విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే అధికారులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షి ంచబోమని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామంతులు తినే సన్నబియ్యాన్ని సామాన్య ప్రజలు తినేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. పెండింగ్ లో ఉన్న రైతుబంధు, రుణమాఫీనిధులను త్వరలోనే రైతులకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోనే గుండాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో అధికారులు నిరక్ష ్యంల్లి వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని తీవ్రంగా ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెంసంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ద్యాప కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, నాయకులు కుమ్మరి కుంట్ల రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక అభిషేక హారతులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 7*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుకగల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సందర్భంగా అభిషేక ప్రియునికి ఘనమైన అభిషేకములు నిర్వహించారు.ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ, చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ పద్మల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకములు, భస్మాభిషేకములు, చందనాది సుగంధ ద్రవ్య అభిషేకములను ఘనంగా నిర్వహించారు.అనంతరం అలంకారాలు, సప్తహారతులు ఇచ్చి ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.ప్రతి సోమవారం స్వామి వారి సన్నిధిలో అభిషేకములు నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్, అర్చకులు కోరారు.కార్యక్రమంలో నిడిగొండ కళ్యాణి,దూదిమెట్ల స్రవంతి,జెరిపోతుల పద్మ, కర్నాటి రమాదేవి,మేడబోయిన మంగ, రాజపాక సుజాత, జెరిపోతుల భరత్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# దళారులకు అమ్మి మోసపోవద్దు

## పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ఎమ్మెల్యే సామేలు

*అడ్డగూడూరు, ఏప్రిల్ 07 ప్రభాత వార్త:*

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండలంలోని జానకీపురం, చిర్రగూడూరు గ్రామాల్లో పీఏసీఎస్‌లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు. అనంతరం జానకీపురంలో అంబటి రామచంద్ర ప్రమీల దంపతుల ఇంట్లో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో చేసిన వంటలను వారితో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఎక్కడ రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం అందించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి,



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు ఇటికాల చిరంజీవి, పాశం సత్యనారాయణ, బాలెంల సైదులు, కోట విద్యాసాగర్, నన్నుబోతు సమ్మయ్య, చిత్తలూరి అశోక్, మందుల సోమయ్యా, బోనాల రమేష్, కొమ్మిడి ఉపేందర్, కుటికంటి రమేష్, అంబటి సమ్మయ్య, తహశీల్దారు శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఏవో పాండురంగాచారి, ఏఈఓ అక్షర, సీఈఓ వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

### ఒకే రోజు 11 గ్రామాలలో పర్యటన

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 7*



మండలంలోని పలు గ్రామాలలో సోమవారం స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం సుడిగాలి పర్యటన నిర్వహించి ఉదయం నుండి సాయంత్రం వరకు పలు గ్రామాలలో చౌకధరలు దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అదే విధంగా పిఏసిఎస్, ఐకెపి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులు, పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు.మండలంలోని అమ్మనబోలు, పల్లెపహాడ్, అక్కెనపల్లి, బెండల్ పహాడ్, నక్కలపల్లి, షాపల్లి, తొండల్‌వాయి, నెమ్మాని, జువ్విగూడెం, చౌడంపల్లి, బ్రాహ్మణ వెల్లెంల గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ మరియు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు.కార్యక్రమాలలో మడంల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, స్థానిక తహశిల్దార్ వెంకటేశ్వర రావు, ఎంపిడిఓ ఉమేష్, ఆర్ఐ తరుణ్, మండల వ్యవసాయ అధికారి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజి ప్రజా ప్రతినిధులు, సనియర్ కాంగ్రెస్ నాయకులు,రైతులు, పిఏసిఎస్, ఐకెపి సిబ్బంది , ఏపిఎమ్, సిసిఎస్, సిఆర్‌పి, మండల సమాఖ్య అధ్యక్షురాలు, వివో అధ్యక్షురాలు , స్థానిక నాయకులు బింగి మహేశ్, చింత శివ, శంకర్, స్టాలిన్, విజయ్, గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి ప్రబాతవార్త ఎప్రిల్ 7*

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను స్థానిక మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య హైద్రాబాదులో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ చేపట్టవలసిన చర్యలపై సూచనలు చేశారు.జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## 25 ఏళ్ళ గులాబీ పండుగ విజయవంతం చేద్దాం...ఛలో వరంగల్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 7*



బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభలను విజయవంతం చేయాలని, 25 ఏళ్ళ గులాబీ పండుగతో ప్రి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కోరారు.సోమవారం ఈ నెల 27న నిర్వహించే రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ గోడ పత్రికలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 7*

చెర్వుగట్టు ఆర్చి వద్ద గుర్తు తెలియని మహిళ మృతి చెంది ఉన్నట్లు పోలిసులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం చెర్వుగట్టు ఆర్చి సమీపంలో గుర్తు తెలియని మతిస్థిమితం సరిగా లేక భిక్షాటన చేసుకుంటున్న 55 సంవత్సరాల వయస్సు గల మహిళ సరైన ఆహారం లేక, ఎండ వేడికి తట్టుకోలేక మృతి చెంది ఉండవచ్చని గ్రామ కారోబార్ దెందె సతీష్ గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు మృతదేహాన్ని పరిశీలించి శరీరంపై ఎటువంటి గాయాలు లేవని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై డి.క్రాంతి కుమార్ తెలిపారు.

# నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

## - 12 న స్వామి వారి కళ్యాణం

**– భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటుపూర్తి....**

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్ 07, ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డలోని శ్రీ శల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం లో అధ్యయనోత్సవ వేడుకలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి.ఈ నెల8 నుంచి 16వ తేదీ వరకు అధ్యనోత్స వాలు, తిరుకల్యాణ మహోత్సవ వేడుకలు వైష్ణవ సాంప్రదాయం ప్రకారం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శ్రీ వేణుగోపాలస్వామి ,రుక్మిణి, సత్యభామ ల కల్యాణం 12వ తేదీ రాత్రి 10 గంటలకు నిర్వహించనున్నారు.9 రోజుల పాటు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు, పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయచైర్మన్ యరగాని గురవయ్య గౌడ్,ఈఓ ఎంపీ లక్ష్మణరావు లు తెలిపారు. 1170 సంవత్సరంలో నిర్మించిన అతిపురాతన ఆలయంను ఈ సంధర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్యక్రమ వివరాలు:8వ తేదీన సాయంత్రం నుంచి తొళక్కం,అధ్యయన ఉత్సవారంభం,9వతేదీ వేకువజామున దివ్యప్రభం దపారాయణ ం,ఆరగింపు,మంగళాశాసనం,తీర్థప్రసాదగోష్టి,సాయంత్రం దివ్యప్రభందపారాయణం చేయనున్నట్లు తెలిపారు.10వ తేదీన నిత్యపూజలతో పాటు సాయంత్రం గరుడసేవ,గ్రామసేవ అనంతరం పరమపద ఉత్సవం జరపనున్నారు.11వ తేదీన శాత్తుమురై,ఆళ్వార్ల అధ్యయనోత్సవ ప్రభంద ఉత్సవం పూర్తి,ఆ అనంతరం కళ్యాణోత్సవ తంతులో బాగంగా శ్రీ విష్వక్సేనఆరాధన,పుణ్యాహవాచనం, రక్షాబంధనం,ఋత్విక్వరణం,మృత్యంగ్రహణము,అంకురార్పణ,ఆరగింపు,తదుపరి తీర్థప్రసాదగోష్టి నిర్వహించనున్నారు.12వతేదీన నిత్యపూ జాదివల



తోపాటుధ్వజారోహణ, యజ్ఞశాలప్రవేశము,అగ్ని ప్రతిష్ఠ,గరుడహోమం,నిత్య ఎ నిర్వహించనున్నారు.రాత్రి10గంలనుండి శ్రీవేణుగోపాలస్వామి,రుక్మిణి,సత్యభామ సమేతముగా గజవాహనసేవ,గోదాదేవి పల్లకిసేవ తో ఎదుర్కోళ్ళు, శ్రీస్వామి వారి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవము యాజ్ఞికులు శ్రీమాన్ ముడుంబై పవన్‌కుమారాచార్యులు, ముడుంబై వెంకటరామానుజాచార్యులు, సప్తగిరి ఆచార్యులు జరపనున్నారు.13 తేదీన కుంకువ పూజ,ని త్య హోమం,పూర్ణాహుతి,మధ్యాహ్నం భక్తుల కు అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నారు.14తేదీన సుదర్శన హోమం,పూర్ణహుతి,సాయంత్రం రథసేవ,శ్రీ వేణుగోపాలస్వామి రుక్మిణి, సత్యభామ, గోదాదేవి సమేతముగా గజవాహనముపై బూరుగడ్డ-మాచవరం గ్రామములో గ్రామసేవ జరపనున్నారు.15వతేదీ న శ్రీ శల్మలీకంద గోదాదేవి సన్నిధిలో నవకల శలభిషేకం ,అర్చన,ఎ హనుమంతసేవ,చక్రస్నానం,వసంతోత్స వము,నిర్వహించనున్నారు.సాయంత్రంశ్రీపుష్పయాగం,దోపోత్సవం,ధ్వజపట అవరోహణం జరపనున్నారు.16 తేదీ న శ్రీరుక్మిణి,సత్యభామ,గోదాదేవి సమేత వరాహ శ్రీవేణుగోపాలస్వామి వారికి శ్రీ రాజ్యలక్ష్మీనృసింహస్వామి వారికి ఆళ్వారాదులకు స్నపనము, సాయంత్రం పవళింపు సేవ తో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.ఈ ఉత్సవాల్లో ఉమ్మడి తెలుగురాష్ట్రాల భక్తులతో పాటు తమిళనాడు ,కర్నాటక రాష్ట్రాల స్వామి వారి భక్తులు హాజరు అవుతారని ఈవో తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలి

## ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*గుండాల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

:రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ద్వారా పొందాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రైతులను కోరారు .సోమవారం ఆయన గుండాల మండలంలోని గ పెద్ద పడిశాల, వస్తాకొండూరు ,బండ కొత్తపల్లి, మరిపడిగ, వెల్మజాల తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటాలు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుంటే ప్రభుత్వం ప్రత్యేకంగా 500 రూపాయలను బోనస్ గా చెల్లించడం జరుగుతుందని ,అన్నదాతలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .కేంద్రాలకు వచ్చే దాన్యాన్ని తూకం వేయడంలో సంబంధిత శాఖ అధికారులు ఎటువంటి నిరక్ష్యం వహించిన బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు .కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడమే కాకుండా రైతులు కొనుగోలు కేంద్రం తెచ్చిన ధాన్యాన్ని సకాలంలో తూకాల వేసి మిల్లులకు పంపించేలా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆయన అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు



ద్యావకృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మాజీ జెడ్పిటిసి కోల్కొండ యాదగిరి, మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్ యాదవ్,పిఏసిఎస్ సీఈవో వై. నాగయ్య ,డైరెక్టర్లు పొన్నగాని అంజయ్య, పాలడుగు చిన్న ఐలయ్య, ఎగమాటి సాగర్ రెడ్డి, జంపాల కొమరయ్య, సింగారం ఉప్పలయ్య తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల రాజరత్నం, నాయకులు పొన్నగాని నారాయణ, కెమిడి రవికుమార్ ధార సైదులు, ఇమ్మడి దశరథ,చిందం ప్రకాష్, కోర్న నరేష్, గూడవుకుమార్ ,తాళ్లపల్లి లక్ష్మీనారాయణ, దేవన బోయిన ఐలయ్య, జిట్ట అంజయ్య, పొడిచేటి వెంకన్న ,అన్నేపర్తి యాదగిరి, బింగి నాగేష్ ,పిఏసిఎస్ సిబ్బంది ఎస్. హనుమంతు, మంగ, బూడిద సోమన్న ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం

## -మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు అన్నారు.సోమవారం ప్రపంచ ఆరోగ్యదినోత్సవం, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్‌అహ్మద్‌జన్మదిన సందర్భంగా స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో రక్త కొరత తీరాలంటే అపోహాలు విడనాడి దాతలు స్వచ్ఛందంగాముందుకు రావాలని పిలుపునిచ్చారు. సుమారు 40మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. అనంతరంరక్తదానం రక్తదాతలకు ప్రశంసపత్రాలు అందజేశారు. మునీర్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్, రూరల్ ఎస్ఐ మల్లికంటి లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ,పిజి కళాశాల చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, జనయేత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్, డాక్టర్ బాలాజీ,

ప్రధానకార్యదర్శి తాజ్‌బాబా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్‌ఖాన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.యువజన సంఘం అధ్వర్యంలో మునీర్‌కు ఘన సన్మానం డాక్టర్ మునీర్ అహ్మద్‌షరీఫ్ జన్మదిన వేడుకల సందర్భంగా మిర్యాలగూడ అంబేద్కర్ యువజన సంఘంపట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట పురం వెంకట్,దైద సంజయ్‌కుమార్, నందిపాటి నరేష్, కొత్తపల్లి సైదులు, దైద శరత్‌కుమార్, పవన్, షేక్.రూహిద్‌లున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*తుంగతుర్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*



రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు సోమవారం మండల పరిధిలోని వెలుగు పల్లి. తుంగతుర్తి. సింగారం తండా గ్రామంలో రైతు సేవా సహకార సంఘం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు తాము పండించిన పంటను దళారుల చేతులకు ఇవ్వకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయిం చి ప్రభుత్వ ఇచ్చే మద్దతు ధర పొందాలని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. యాసంగి ధాన్యాన్ని శుభ్రం చేసి ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని రైతులు తీసుకురావాలన్నారు. రైతులను ఇబ్బంది పెడితే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు మిల్లర్లు రైతులను ఇబ్బందుల గురి చేయవద్దన్నారు. వేసవికాలం దృష్ట్యా నిర్వాహకులు రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య. జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తాసిల్దార్ దయానందం. ఎంపీడీవో శేషు కుమార్. జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ. మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ నల్లు రామచంద్రారెడ్డి. సొసైటీ డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి. ఉప్పుల రాంబాబు. పెదబోయిన అజయ్. దాసరి శ్రీను. కలకోట్ల తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయ స్లాబ్ పనులు ప్రారంభం

*వేములపల్లి,ఏప్రిల్ 7ప్రభాత వార్త:*



50 లక్షల వ్యయంతో నిర్మించనున్న దేవాలయంమాజీ దేవాలయ చైర్మన్ ఎల్లపల్లి వెంకటేష్‌లక్ష్మి వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా సోమవారం గ్రామ పురోహితుడు శ్రీ నారాయణంసూర్యానారాయణ శర్మచే పూజా కార్యక్రమాలు నిర్వహించి స్లాబ్ నిర్మాణ పనులు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ ఎల్లపల్లి వెంకటేష్‌లక్ష్మి దంపతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షులు పెరుమాళ్ళ నగేష్ మాట్లాడుతూ ఎల్లపల్లి వెంకటేష్‌లక్ష్మి దంపతులు గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తూ ఆమనగల్లు మాజీ దేవాలయ చైర్మన్గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు.గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా శుభకార్యాలు, అశుభ కార్యాలకు, నిరుపేదలకు ఆపద వచ్చిందంటే గ్రామ ప్రజల నుండి చరవాణితో సమాచారం తెలిసిన వెంటనే స్పందించి ప్రతి ఒక్కటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా అన్నా అంటే నేనున్నానని ముందుకు వస్తూ నేడు తిరుపతమ్మ దేవాలయం కావాలని తిరుపతమ్మ స్వాములు కోరిన వెంటనే ఫిబ్రవరి 23వ తారీఖున తిరుపతమ్మ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పిల్లల సందీప్ నాయుడు, మాజీ ఎంపీటీసీ మేక లలిత, మాజీ దేవాలయ చైర్మన్ బచ్చు వెంకన్న, పత్తిపాటి వినయ్, వల్లంపట్ల పోషయ్య,భిక్షం, పిట్టల సైదులు, వీరస్వామి,రామకోటి, బంటు ఎల్లయ్య, నరేష్,పెర్ల శంకర్, గ్రామ ప్రజలు పెద్దలు యువత